

# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక







సంపుటి: 3 సంచిక: 320 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు శనివారం, 12 సెప్టెంబర్ 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 320 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR SATURDAY, 12 SEPTEMBER 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI





## వైద్యరంగంలో 'సంజీవని' గేమ్ ఛేంజర్

అమరావతి: వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు రూపొందించిన 'సంజీవని' ప్రాజెక్టు ఒక గేమ్‌ఛేంజర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం, టాటా మెడికల్ అండ్ డయాగ్నస్టిక్స్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రాజెక్టును ఈ ఏడాది చివరికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో అమలుచేయాలని ఆదేశించారు. కలెక్టర్ల సదస్సు రెండోరోజు వైద్యారోగ్యశాఖపై సమీక్షించారు. 'ప్రజారోగ్యం కోసం ఏటా రూ.20వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. కనీసం రూ.5వేల కోట్లు ఖర్చు తగ్గిస్తే ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించినట్లే. ప్రజలు ఆరోగ్యంగా ఉండి, వారికి వ్యాధులు రాకుండా చూసినప్పుడే చికిత్స వ్యయం తగ్గుతుంది. రాష్ట్రంలో లక్షల మంది బీపీ, షుగర్, గుండెజబ్బులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. వీరి ఆరోగ్య రికార్డులు పక్కాగా నిర్వహించాలి. రోగం రాకముందు గుర్తించే ప్రివెంటివ్ హెల్త్‌కేర్, రియల్‌టైమ్ మానిటరింగ్, ఖర్చు భారం లేని నాణ్యమైన వైద్యం అందరికీ చేరాలి' అని సీఎం స్పష్టం చేశారు.

**5 కోట్ల మందికి ఆరోగ్యసేవలు**

సంజీవని ప్రాజెక్టు ద్వారా 28 జిల్లాల్లోని 5కోట్ల మంది ప్రజలకు ఆరోగ్యసేవలు అందించడం లక్ష్యమని వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్ తెలిపారు. సంజీవని పథకంపై ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. డిసెంబర్ 10లోగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంజీవని అమలుచేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 2,068 ప్రాథమిక, ద్వితీయ, తృతీయశ్రేణి వైద్యశాలల్లో సేవలకు 2,277 మంది పేషెంట్ కేర్ కోఆర్డినేటర్లు (పీసీసీ), 76మంది పేషెంట్ కేర్ మేనేజర్ల (పీసీఎం) నియామకాలు ఈ నెల 20 నాటికి పూర్తి చేస్తాం.

నోన్ సిటిజన్ డ్రైవ్ (కేసీడీ)లో భాగంగా అక్టోబర్ 1 నుంచి నవంబర్ 30 వరకు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి మొబైల్ నంబర్లను 'హెల్త్‌ఎక్స్' ప్లాట్‌ఫాంలో నమోదుచేస్తారు.

97.5% ఆయుష్మాన్ భారత్ ఐడీలు జనరేట్ చేశాం. తాజా ఫోన్ నంబర్‌ను అప్‌డేట్ చేయాలి. సంజీవని యాప్‌లోని డిజిటల్ హెల్త్ ప్రొఫైల్, సేవల వినియోగంలో మొబైల్ నంబర్ కీలకం.

మౌలిక సదుపాయాలు, ఐటీ కొరత భర్తీలో భాగంగా 'సంజీవని ఎరెనా'లు ఏర్పాటుచేస్తున్నాం. పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో సంజీవని సేవలు నిరంతరాయంగా సాగేందుకు అక్టోబర్ 31 నాటికి హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తాం. గడువులోగా పనులన్నీ పూర్తిచేసి, డిసెంబర్ 10 నాటికి జిల్లాలు సంసిద్ధతతో ఉండాలి.

జిల్లా నోడల్ ఆఫీసర్లుగా డీపీఎంవోలను నియమిస్తున్నాం. టాటా బృందం ఏప్రిల్‌లోనే కుప్పంలో డీఎంహెచ్‌వోలు, డీపీఎంవోలకు శిక్షణ ఇచ్చింది.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లనే పేషెంట్ కేర్ కోఆర్డినేటర్లుగా నియమిస్తున్నాం. పీసీసీ, పీసీఎంలకు ప్రత్యక్ష శిక్షణను టాటా ఎండీ ఈ నెల 25లోగా ఇస్తుంది. మాస్టర్ ట్రైనర్లు జిల్లాల్లోని 83వేల మంది ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, స్టాఫ్‌నర్సులు, మెడికల్ ఆఫీసర్లకు వర్చువల్ శిక్షణ ఇస్తారు.

టెలిమెడిసిన్‌కు నిర్దేశించిన వర్చువల్ పాయింట్ ఆఫ్ కేర్ డిస్పెన్సరీ, పవర్ బ్యాకప్ ఏర్పాటుచేస్తారు.

అమరావతి: 'కొన్ని జిల్లాల్లో సైబర్ నేరాలు పెరిగాయి. కొందరు వ్యక్తిత్వహననానికి పాల్పడుతున్నారు. సరైన చర్యలు తీసుకోలేకపోతున్నారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శాంతిభద్రతల అంశంపై చర్చ సందర్భంగా అధికారులిచ్చిన ప్రజంటేషన్లపై ఆయన మాట్లాడారు. 'అన్నమయ్య, అనకాపల్లి జిల్లాల్లో ఆర్థిక నేరాలు పెరిగాయి. దానికి కారణాలు విశ్లేషించుకోవాలి. నేరాల కట్టడిపై దృష్టిపెట్టినచోట మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. ఆర్థిక నేరాలూ తగ్గుముఖం పట్టాయి' అని చెప్పారు. రోడ్డుప్రమాదాల పెరుగుదలలో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. జూన్ 2022- మే 2024 నాటితో పోలిస్తే.. 2024 జూన్ నుంచి 2026 మేలో... రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందని అధికారులు నివేదిక ఇచ్చారు. అల్లర్లు 36.6%, భౌతికదాడులు 11%, దొంగతనాలు, దోపిడీలు 0.3%, మహిళలపై నేరాలు 15.5%, ఎస్సీ, ఎస్టీ మహిళలపై నేరాలు 26.8%, ఆర్థిక మోసాలు 7.5% తగ్గాయని వివరించారు.

2024 ఆగస్టు-జులై 2025 నాటితో పోలిస్తే 2025 ఆగస్టు-2026లో.. నేరాల్లో 14% తగ్గుదల నమోదైంది. అల్లర్లు 28.2%, మహిళలపై నేరాలు 13%, ఎస్సీ, ఎస్టీ మహిళలపై నేరాలు 29.5%, ఎన్‌డీపీఎస్ (మాదక ద్రవ్యాలు) కేసులు 19.7%, దొంగతనాలు, దోపిడీలు 14.2%, భౌతికదాడులు 12.7%, ఆర్థిక మోసాలు 11.7%, రోడ్డుప్రమాదాలు 8.2% తగ్గాయని వివరించారు. శ్రీకాకుళం, శ్రీ సత్యసాయి, విజయనగరం, పోలవరం జిల్లాల్లో నేరాల సంఖ్య తగ్గగా... తిరుపతి, పల్నాడు, తూర్పుగోదావరి జిల్లాల్లో పెరిగింది. 'సైబర్ నేరాల్లో ప్రకాశం జిల్లాలో 33.7% పెరుగుదల నమోదైంది. పార్వతీపురం మన్యంలో 26.8%, అల్లూరి సీతారామరాజు జిల్లా 18.4%, బాపట్ల జిల్లా 13.1% చొప్పున తగ్గాయి.




## ఉద్యోగాల భర్తీకి 15న ప్రాథమిక నోటిఫికేషన్

అమరావతి: జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించిన ఉద్యోగాల భర్తీకి ఈ నెల 15న ఏపీపీఎస్సీ ప్రాథమిక (షార్ట్) నోటిఫికేషన్ జారీ చేయనుంది. దీనిలో పోస్టులు, దరఖాస్తుల స్వీకరణ,

పరీక్షల షెడ్యూల్ ఉంటాయి. అక్టోబరు మొదటి వారంలో విడుదల చేసే పూర్తిస్థాయి నోటిఫికేషన్‌లో సిలబస్, రిజర్వేషన్ రోస్టర్ తదితర వివరాలు వెల్లడిస్తారు. జులై 1కి ఉన్న వయసును పరిగణనలోకి తీసుకుంటారు. కొత్తగా చదువు పూర్తి చేసినవారు వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకోవడం, అదనపు అర్హతలు సాధించినవారు అప్‌డేట్ చేసుకోవచ్చు. గ్రూప్-1 పోస్టుల జాబితాకు సవరణలు చేస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సాంకేతిక సమస్యలు దాదాపు తొలగినట్లే. కొత్తగా మూడు పోస్టులను గ్రూప్-1లో చేర్చగా.. మరికొన్ని పోస్టుల్లో మార్పులు చేశారు. డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ పోస్టులను మల్టీజోన్ పోస్టులుగా మార్పు చేయగా.. రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా ఆయా విభాగాలు పోస్టుల కేడర్లను మార్పు చేశాయి. గ్రూప్-1, 2 మినహా మిగతావి ఆన్‌లైన్

గ్రూప్-1, గ్రూప్-2 నియామకాల పరీక్షలను మాన్యువల్‌గా నిర్వహిస్తారు. మిగతా నియామకాలకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించాలని ఏపీపీఎస్సీ యోచిస్తోంది. ఆన్‌లైన్ పరీక్షలకు నార్మలైజేషన్ అమలుపై నిపుణులతో అధ్యయనం చేయిస్తోంది. ఆన్‌లైన్ విధానంలో పేపర్ లీకేజీలాంటి వంటి వాటికి ఆస్కారం ఉండదని భావిస్తోంది. గ్రూప్-1లో 149 పోస్టుల భర్తీకి ఇటీవల ఆర్థిక శాఖ ఉత్తర్వులిచ్చింది. ఆ జాబితాలో వయోజన విద్య సహాయ సంచాలకులు/ ప్రాజెక్టు అధికారి పోస్టులు 4, జిల్లా విద్యాధికారి (డీఈవో) పోస్టులు 14ను పేర్కొనలేదు.



## పాలిటెక్నిక్‌లను ప్రైవేటీకరించం

### అవసరమైతే జీవో 97ని సవరిస్తాం

విద్యార్థుల బాగు కోసమే విద్యా విధానంలో సంస్కరణలు

కేసీఆర్ విజిలెన్స్ నివేదికను అడ్డంపెట్టుకొని..

ఫిరాయింపులను ప్రోత్సహించారు

వారికి అనుకూలంగా ఉన్న కాలేజీలకే ఫీజు రీయింబర్స్‌మెంట్

మా ప్రభుత్వంలో నిజాయతీగా ఉన్న కాలేజీలకే రీయింబర్స్‌మెంట్

అసెంబ్లీలో విద్యపై విస్తృతస్థాయి చర్చలో సీఎం స్పష్టీకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 11 : అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ప్రయోగం విజయవంతం కావడంతో.. అదే విధానాన్ని పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ అవలంబించాలని నిర్ణయించాం. కానీ కొందరు వారి రాజకీయ ప్రయోజనాల కోసం అనవసర రాద్ధాంతం చేసి.. విద్యార్థులను, లెక్చరర్లను రెచ్చగొడుతున్నారు. వారి రాజకీయ ప్రయోజనాల వైపు వెళ్తే పిల్లలు శాశ్వతంగా నష్టపోతారు. కడుపులో విషం పెట్టుకొని ఆ కుటుంబం తిరుగుతోంది. భూములను అమ్ముకుంటారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మా ప్రభుత్వం ఏటీసీలకు 282 ఎకరాల రెవెన్యూ భూములను బదిలీ చేసింది. ఒక్కో ఏటీసీ కట్టడానికి రూ.46 కోట్లు వెచ్చిస్తున్నాం. పిల్లలను బాగు చేయడానికి మేము ప్రయత్నిస్తుంటే. వారు తప్పుడు

## తెలంగాణ కులగణన సర్వే దేశానికే ఆదర్శం

### జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలి

### కులగణన చేద్దామా? వద్దా? బీజేపీ సూటిగా చెప్పాలి

కులగణనతోనే బలహీన వర్గాలకు న్యాయం..

దేశ సంపద సమాన పంపిణీకి మార్గం

తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా సర్వే చేయాలి

వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు

అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**దేశంలో సామాజిక అసమానతలను తొలగించి బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కులగణన చేద్దామా? వద్దా? అనే విషయాన్ని బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే ను దేశానికి ఆదర్శంగా తీసుకుని, దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి సమగ్ర సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో జనగణన, కులగణన అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. కులగణన అనేది కులాలకు, రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశం కాదని, సమాజ శ్రేయస్సుకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు.**



హైదారాబాద్, సెప్టెంబర్ 11 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించిందని భట్టి తెలిపారు. రాష్ట్రంలో ఏ కులానికి ఎంత జనాభా ఉంది, వారి వృత్తులు ఏమిటి, ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది, ఎంతమంది చదువుకున్నారు, ఎంతమంది ఉద్యోగాల్లో ఉన్నారు, ఎంతమంది నిరుద్యోగులు, భూమి ఉన్నవారు ఎంతమంది, లేనివారు ఎంతమంది వంటి అనేక అంశాలను కూలంకషంగా సేకరించామని చెప్పారు. ప్లానింగ్ శాఖను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ సీఎంగా తాను ప్రతిరోజూ ఈ ప్రక్రియను సమీక్షిస్తూ, ఎలాంటి పొరపాట్లకు




## పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ

### అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు

బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

**బ్రిక్స్ కూటమి 18వ శిఖరాగ్ర సదస్సులో భాగంగా మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఢిల్లీలోని భారత మండపంలో జరిగిన ఈ సమావేశంలో ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా కీలకమైన రక్షణ ఒప్పందాలపై సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. 2030 నాటికి ఇరుదేశాల మధ్య 100 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యంగా చర్చలు కొనసాగినట్లు సమాచారం.**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 :రాజకీయ, ఆర్థిక, రక్షణ, ఇంధనం, అంతరిక్షం, ప్రజల మధ్య సంబంధాలకి సంబంధించిన రంగాల్లో ద్వైపాక్షిక సహకార పురోగతిని ఇరువురు నేతలు సమీక్షించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ సంక్షోభాన్ని మోదీ ప్రస్తావించినట్లు సమాచారం. చర్చలు, దౌత్యమార్గాల ద్వారానే వీటిని పరిష్కరించుకోవాలని ఉద్ఘాటించిన ఆయన.. ఈ సంక్షోభం ముగింపు కోసం జరిగే శాంతి ప్రయత్నాలకు సాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నట్లు భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో

# నాణ్యమైన ఉన్నత విద్యకు ఏఎన్యూ చిరునామా

## ఏఎన్యూ స్వర్ణోత్సవ వేడుకల్లో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

**గుంటూరు, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కోస్తాంధ్ర విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ ఐదు దశాబ్దాలుగా జ్ఞానదీప్తిని విరజిమ్ముతున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో విశిష్ట ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న ఏఎన్యూ 50 ఏళ్ల విజయగాథను వేడుకలు ప్రతిబింబించాయి. రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి, సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపకులపతి ఆచార్య కే.గంగాధరరావు అధ్యక్షత వహించారు.

1967లో ఆంధ్ర విశ్వవిద్యాలయం పీజీ కేంద్రంగా ప్రారంభమైన విద్యాసంస్థ 1976 సెప్టెంబరు 11న నాగార్జున విశ్వవిద్యాలయంగా ఆవిర్భవించిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. ఐదు దశాబ్దాల కాలంలో బోధన, పరిశోధన, మౌలిక సదుపాయాల పరంగా ఏఎన్యూ గణనీయమైన ప్రగతిని సాధించిందన్నారు. కోస్తాంధ్ర విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు ఏఎన్యూ బలమైన పునాది వేసిందని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ట్స్, సైన్స్, ఇంజినీరింగ్, వ్యాయామ విద్య, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ తదితర రంగాల్లో విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి దోహదపడు తోందన్నారు. విశ్వవిద్యాలయానికి బోధన, పరిశో ధనలు రెండు కళ్ల వంటివని గవర్నర్ అభివర్ణించారు. బోధనతో పాటు పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాల పెంపు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ఏఎన్యూ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ఎన్ఐఆర్ఎఫ్, టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వంటి సంస్థల ర్యాంకుల్లో స్థానం సాధించడంతో పాటు నాక్ నుంచి 'ఏ' గ్రేడ్ పొందడం విశ్వవిద్యాలయ నాణ్యతకు నిదర్శనమని గవర్నర్ అన్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పటిష్టమైన పరిపాలన అందిస్తోందని ప్రశంసించారు. మారుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉన్నత విద్యా సిలబస్‌లో మార్పులు చేస్తూ విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తోందన్నారు. విశ్వవిద్యాలయం అందించిన విద్యతో ఎందరో విద్యార్థులు దేశంలో వివిధ ఉన్నత స్థానాలను అధిరోహించారని గవర్నర్ గుర్తుచేశారు. న్యాయమూర్తులు, ఐఏఎస్ అధికారులు, ఉపకులపతులు, మంత్రులుగా ఎదిగిన పూర్వ విద్యార్థులు ఏఎన్యూ కీర్తిని చాటుతున్నారని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ ఎన్.వి.రమణ ఏఎన్యూ పూర్వ విద్యార్థి కావడం గర్వకారణమన్నారు. విద్యార్థులకు ప్రపంచస్థాయి జ్ఞానాన్ని అందించడంతో పాటు మెరుగైన పరిశోధనల ద్వారా సమాజాభివృద్ధికి విశ్వవిద్యాలయం దోహదపడుతోందని గవర్నర్ తెలిపారు. విద్యను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా ఆవిష్కరణల వైపు విద్యార్థులను నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వవిద్యాలయం ఐదు దశాబ్దాల ప్రస్థానంలో అధ్యాపకులు, అధ్యా పకేతర ఉద్యోగులు అందించిన సేవలు కీలకమని గవర్నర్ అన్నారు. వారి కృషి, అంకితభావం వల్లే ఏఎన్యూ నేటి స్థాయికి చేరుకుందని కొనియాడారు. ఏపీ ఉన్నత విద్యా మండలి తాత్కాలిక ఛైర్మన్ ఆచార్య విజయ భాస్కర్ మాట్లాడుతూ, స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న ఏఎన్యూ రాబోయే 50 ఏళ్లలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిం చారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా కోస్తాంధ్ర విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో ఏఎన్యూ అగ్రగామిగా నిలిచిందన్నారు. ఏపీ ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్‌పర్సన్ ఆచార్య కే.రత్నశీలామణి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ అభివృద్ధిలో మాజీ పాలకుల కృషి ఎంతో ఉందన్నారు. నిరంతరం నూతన కార్యక్రమాలు చేపడుతూ ఏఎన్యూ ముందుకు సాగుతోందని తెలిపారు.

**స్మారక చిహ్నం ఆవిష్కరణ. ప్రగతి సావనీర్ విడుదల. గవర్నర్‌కు ఘన సత్కారం :**
స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా నిర్మించిన స్వర్ణోత్సవ స్మారక చిహ్నాన్ని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆవిష్కరించారు. అనంతరం విశ్వవిద్యాలయం 50 ఏళ్ల ప్రగతిని ప్రతిబింబించే సావనీర్‌ను విడుదల చేశారు. ఉపకులపతి ఆచార్య కే.గంగాధరరావు గవర్నర్‌ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

**గవర్నర్‌కు ఘన స్వాగతం :** స్వర్ణోత్సవ వేడుకలకు విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఉపకులపతి ఆచార్య కే.గంగాధరరావు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్వర్ణోత్సవ స్మారక చిహ్నాన్ని పరిశీలించి దాని విశేషాలను వర్సిటీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**కళకళలాడిన వర్సిటీ ప్రాంగణం :** రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, పాలక మండలి సభ్యులు, అధ్యాపకులు, అధ్యాపకేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో వర్సిటీ పాలకమండలి సభ్యులు ఆచార్య యం త్రిమూర్తి రావు, ప్రొఫెసర్ ఎస్ మురళీమోహన్, డాక్టర్ పి సుధాకర్, డాక్టర్ టి స్వరూప రాణి, డాక్టర్ పి వేణుగోపాల్, డాక్టర్ జహీదా భాను, ఎన్ వెంకటేశ్వరరావు మరియు అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్ కుమార్ ప్రొఫెసర్ లింగరాజు ప్రొఫెసర్ పాల్ కుమార్ ప్రొఫెసర్ తేజ మూర్తి ప్రొఫెసర్ నిరూపమా, సి డి సి డీన్ ప్రొఫెసర్ రవికుమార్, వర్సిటీ వసతి గృహాల చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ దివ్య తేజ మూర్తి పాల్గొన్నారు.














భారత్ ప్రతినిధి
తెలుగు దిన పత్రిక
గుంటూరు వార్తలు
శనివారం, 12 సెప్టెంబర్ 2026





# చిట్టి చేతులతో జిఎంసి సాధించిన 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్'

**గుంటూరు, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో నవ గుంటూరులో భాగంగా శుక్రవారం నగరంలోని 55 పాఠశాలల నుండి 25 వేల మంది విద్యార్థులు గ్రీన్ గణేష్ స్ఫూర్తితో చేసిన మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమమం "వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్"లో నమోదు అయింది. కార్యక్రమం సెంట్రలైజ్డ్ గా పర్యవేక్షణ చేసిన ఎన్టీఆర్ స్టేడియంలో నగర కమిషనర్ కె.మయూర్ అశోక్, గుంటూరు పశ్చిమ, తూర్పు, ప్రత్తిపాడు నియోజకవర్గాల శాసనసభ్యులు గళ్ళా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, ఏపీటిఐఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం సెక్రెటరీ వజ్జా రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ పాటిస్తూ పండగలను నిర్వహించడం పై నేటి తరానికి అవగాహన కల్గించడమే గ్రీన్ గణేష్ కార్యక్రమ లక్ష్యమన్నారు. గ్రీన్ గణేష్ ద్వారా రికార్డ్ సాధనతో పాటు పర్యావరణం కాపాడాలనే నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లామన్నారు. 25వేలమంది విద్యార్థులుచేసిన మట్టి గణపతుల ద్వారా 25 వేల కుటుంబాల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ లేదా రసాయన రంగుల విగ్రహాలను దూరం చేశామన్నారు. ఇప్పటికే నగరంలో 20 వేల మొక్కలు నాటడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం అమలు చేస్తున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో నవ గుంటూరుని సాధించు కుందామని పిలుపు నిచ్చారు.

**పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గళ్ళా మాధవి మాట్లాడుతూ,** సాంప్రదాయంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించినా, పర్యావరణ రక్షణకు గ్రీన్ గణేష్ కార్యక్రమం చేపట్టినా జిఎంసికే సాధ్యమన్నారు. బుద్ధి, సిద్దికి ప్రతీకగా నిలిచే వినాయకుని వేడుకలు మట్టి విగ్రహాలతో చేసుకోవడం ద్వారా దేవుని దీవెనలతో పాటు ప్రకృతి రక్షణలో పాలుపంచుకున్నట్లేనన్నారు. ఇటీవల గుంటూరు నగరం స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ అవార్డ్ లను జాతీయ స్థాయిలో దక్కించుకొని, ప్రస్తుతం గ్రీన్ గణేష్ కార్యక్రమం ద్వారా ప్రజలకు పర్యావరణ పరిరక్షణ భాధ్యతను తెలియచెస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని కోరారు.

**తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ,** రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గ్రీన్ గణేష్ పేరుతో 25 వేల మట్టి విగ్రహాలను విద్యార్థులతో చేయించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల భాగస్వామ్యం ద్వారా భవిష్యత్ లో వారు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావడానికి వీలు కల్గుతుందని పేర్కొన్నారు. రానున్న కాలంలో పర్యావరణహితంగా జిఎంసి మరిన్ని కార్య క్రమాలు చేయాలని ఆకాంక్షించారు.

**ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ,** భవిష్యత్ కి బంగారు బాటలు వేసేలా జిఎంసి గ్రీన్ గణేష్ కార్యక్రమం నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న 25 వేల మంది విద్యార్థులు రానున్న కాలంలో గ్రీన్ అంబాసిడర్ లు గా నిలిస్తే ప్లాస్ట్ ఆఫ్ ప్యారీస్, రసాయన రంగులు వినియోగించని నగరంగా గుంటూరుని తీర్చిదిద్దుకుంటామన్నారు.

**ఏపీటిఐఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ,** గ్రీన్ గణేష్ కార్యక్రమం గుంటూరు నగరానికే గర్వకారణంగా నిలుస్తుందన్నారు. 25 వేల మంది చిన్నారులు ఎంతో ఆసక్తితో చేసిన వినాయక విగ్రహాలు ఆయా కుటుంబాల నుండి ప్లాస్ట్ ఆఫ్ ప్యారీస్ ని దూరం చేయవచ్చన్నారు. అనంతరం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, లండన్ జాయింట్ సెక్రెటరి ఎలియాజ్ మాట్లాడుతూ, గతంలో 8,750 మందిలో మట్టి విగ్రహాల తయారీ వరల్డ్ రికార్డ్ కాగా ప్రస్తుతం గుంటూరు నగరపాలక సంస్థ 25 వేల మంది విద్యార్థులతో ఏక కాలంలో చేసిన మట్టి గణపతి ప్రతిమల తయారీని అధికారికంగా వరల్డ్ రికార్డ్ నమోదుని ప్రకటిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సైకత వినాయక ప్రతిమ, వేదికపై ఏర్పాటు చేసిన మట్టి విగ్రహం, పెయింటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిఎంసి అదనపు కమిషనర్ జి.సాంబశివరావు, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఉపా సెల్ పిఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## డిఎంహెచ్వో అధ్వర్యంలో మాతృ వందనం కార్యక్రమం

**గుంటూరు, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు పట్టణమునందలి, లాలాపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నవీన్ చక్రవర్తి ఆధ్వర్యంలో 55 మంది గర్భిణీ స్త్రీలకు మాతృవందనం మరియు సిరికి సీమంతం కార్యక్రమం నిర్వహించారు. వారికి చీరలు, పండ్లు మరియు స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె. విజయలక్ష్మి పాల్గొని, మాట్లాడుతూ,గర్భిణీ స్త్రీలు ప్రతినెల ఆసుపత్రి సందర్శించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. మంచి పోషక విలువలు కల ఆహారం తీసుకోవాలని,ఆకుకూరలు తరచుగా తీసుకోవడం వల్ల రక్తంలో హెచ్ బి శాతం పెరిగి ఆరోగ్య వంతమైన పిల్లలు పుడతారన్నారు. తగిన విశ్రాంతి ,నడక కూడా చాలా అవసరమన్నారు. ప్రతినెల 9 మరియు 10 తారీకులలో ,గర్భిణీస్త్రీ మరియు బాలింత సేవల నిమిత్తం గైనకాలజిస్ట్ డాక్టర్ శిల్ప ను నియమించమన్నారు. ఈ సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,రోటరీ క్లబ్ నుండి శ్రీనివాసులు, సీతారాం, డా.ప్రియాంక, పి.ఓ.డి.టీ.టీ మరియు వైద్యాధికారులు డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ నఫియా, డాక్టర్ బాషా పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం




**గుంటూరు, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు--అమరావతి రోడ్డులోని ఏ కన్వెన్షన్ హాల్లో బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ జీ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, సేవా సంకల్ప అభియాన్, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాజీవిత ప్రస్థానం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమం, మౌలిక వసతులు, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహించనున్న సేవా సంకల్ప అభియాన్లో ప్రతి కార్యకర్త కనీసం రెండు సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా కార్యాచరణ రూపొందించాలని శివ ప్రకాష్ జీ సూచించారు. రాష్ట్రంలోని సుమారు 46 వేల బూత్లలో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలతో మరింతగా మమేకం కావాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్, మండల, జిల్లా స్థాయిల్లో ఇప్పటి నుంచే సమన్వయంతో సన్నద్ధం కావాలని సూచించారు. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలతో సమన్వయం పెంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని నాయకులకు సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం 'జనతా వారధి' కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జాతీయ విభాగాల సహ సమన్వయ కర్త విష్ణువర్ధన్ రెడ్డి, శాసనమండలి పక్ష నేత సోము వీర్రాజు, బిజెపి శాసనసభ పక్ష నేత పెన్మెత్స విష్ణు కుమార్ రాజు,ఎమ్మెల్సీ పోతుల సునీత శాసన సభ్యులు పార్థసారధి, నడికుదిటి ఈశ్వర్ రావు, కామినేని శ్రీనివాస్, బిజెపి విప్ సి. ఆదినారాయణ రెడ్డి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్సులు నాగోతు రమేష్ నాయుడు, సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, మట్టా ప్రసాద్, సాలిగ్రామ లక్ష్మి ప్రసన్న, బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి కిలారి దిలీప్, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్పై అవగాహన ర్యాలీ



**గుంటూరు, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్పై ప్రజల్లో అవగాహన కల్పించడం, ముందస్తుగా గుర్తించి నివారించడమే లక్ష్యంగా ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి గుంటూరు ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గా ప్రసాద్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు క్యాన్సర్ ముందస్తు లక్షణాలు, క్రమంతప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం, హెచ్ పి వి టీకా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ముం దస్తు దశలో గుర్తిస్తే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్కు సమర్థ వంతంగా చికిత్స అందించవచ్చని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ అరుణ వేము, డాక్టర్ శివరంజని, డాక్టర్ వెంకారెడ్డి, డాక్టర్ జ్యోతుల మురళీ కృష్ణతో పాటు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, వైద్య విద్యా ర్థులు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. సెప్టెం బర్ 16న స్క్రీనింగ్ క్యాంప్: అవగాహన కార్యక్రమంలో భాగంగా సెప్టెం బర్ 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నాట్కో ఇన్వెస్టిగేషన్ బ్లాక్లో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు కోరారు. "స్క్రీనింగ్ చేయించుకోండి భవిష్యత్తును కాపాడుకోండి" అన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

## స్థానిక ఎన్నికలతోనే కూటమి ప్రభుత్వానికి బుద్ది చెప్పాలి

**పెదకూరపాడు, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** స్థానిక ఎన్నికలలోనే కూటమి ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గారు అన్నారు. శుక్రవారం క్రోసూరు లోని పెదకూరపాడు నియోజకవర్గ వై యస్ ఆర్ సీపీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మరియు పార్టీ గుర్తింపు కార్డుల పంపిణి కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పల్నాడు జిల్లా వై యస్ ఆర్ సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మనం 5 సంవత్సరాలలో చేసిన మంచిని తెలియజేస్తూ, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రెండు సంవత్సరాలుగా నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలనను ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలో ప్రతీ గ్రామంలో వై యస్ ఆర్ సీపీ నుండి అభ్యర్థి పోటీ చేయాలని తెలియజేసారు. ఈ నెల 23 వ తేది నుండి జరిగే వెన్నుపోటు పార్టీ – వెన్నుపోటు పాలన కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్క కార్యకర్త ప్రతీ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించాలన్నారు. అనంతరం వై యస్ ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన పార్టీ గుర్తింపు కార్డుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో పెదకూరపాడు నియోజకవర్గ వై యస్ ఆర్ సీపీ పరిశీలకులు యెనుముల మురళీధర్ రెడ్డి గారు, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి

చెరుకుపల్లి ఎస్ఐ కందుల కృష్ణ తిరుపతిరావు




**చెరుకుపల్లి, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో విధానంలో గణేష్ పోర్టల్ ద్వారా ముందస్తు పోలీస్ అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని చెరుకుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ కందుల కృష్ణ తిరుపతిరావు స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వాహకులకు పలు మార్గదర్శకాలు జారీ చేస్తూ – ట్రాఫిక్కు, అత్యవసర వాహనాలకు ఆటంకం కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ వస్తువులు, తగినంత లైటింగ్ తప్పక సమ కూర్చుకోవాలని సూచించారు. రాత్రి 10:00 గం నుంచి ఉదయం 6:00 గంటల వరకు డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్ల వినియోగం పూర్తిగా నిషిద్ధమని, మండపాల వద్ద మద్యం, జూదం, ఇతర మతాల మనోభావాలు దెబ్బతీసే చర్యలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఊరేగింపులను పోలీసులు అనుమతించిన మార్గాల్లో, అనుభవజ్ఞులైన డ్రైవర్లతో మాత్రమే నిర్వహించాలని, ప్రమాదాల నివారణ దృష్ట్యా బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంతాల్లో సూర్యాస్తమయం లోపే నిమజ్జనాలు పూర్తి చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైనచర్యలు తప్పవని ఎస్ఐ తేల్చి చెప్పారు.

## అవి నిరాధార ఆరోపణలు : కె. సీతారామిరెడ్డి



**గుంటూరు, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఏజెంట్ తో వెళితేనే పనులు అనే ఆరోపణలు నిరాధారమని ఉప రవాణా కమిషనర్ కె.సీతారామి రెడ్డి అన్నారు. "ఏజెంట్ తో వెళితేనే పనులు" శీర్షికన ఒక పత్రికలో శుక్రవారం ప్రచురితమైన వార్తపై ఉప రవాణా కమిషనర్ స్పందిస్తూ మంగళగిరి యూనిట్ కార్యాలయాన్ని సందర్శించి, ఎల్.ఎల్.ఆర్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ దరఖాస్తుదారులను విచారించడం జరిగిందన్నారు. తనిఖీల్లో ఎక్కడా లోపాలు కనిపించలేదని చెప్పారు. ఆరోపణలన్నీ నిరాధారమైనవని, ఇదే వార్త రెండు సంవత్సరాల క్రితం సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేయడం జరిగిందని వివరించారు. పాత వార్తను చట్ట విరుద్ధమైన ప్రయోజనాల కోసం మరల ప్రచురించినట్లుగా భావిస్తున్నామని చెప్పారు. మంగళగిరి యూనిట్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించడం పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేసే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగిందని వివరణ ఇచ్చారు.

## యుద్ధప్రాతిపదికన శ్మశాన వాటికల అభివృద్ధి : ఎమ్మెల్యే నసీర్




**గుంటూరు, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆటోనగర్ లో హిందూ, క్రిస్టియన్ శ్మశాన వాటిక ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆటోనగర్ లోని హిందూ, క్రిస్టియన్ శ్మశాన వాటికలను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. శ్మశాన వాటికలకు వెళ్లే రహదారి నిర్మాణానికి తగిన అంచనాలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. దీంతో పాటు శ్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రోడ్లు, డ్రెయిన్లు, మంచినీటి పైపు లైన్ల నిర్మాణానికి సుమారు రూ.100 కోట్లు వెచ్చించామని, అన్నిరోడ్లకు మహర్దశ తీసుకొస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో కనీసం తట్టమట్టి కూడా వేయడానికి చేతగాని నాయకులు, ఇప్పుడు మాట్లాడటం దారుణమన్నారు. ఆటోనగర్ లో ప్రతి రోజూ సుమారు 20 వేల మందికిపై కార్మికులు పని చేస్తుంటారని, దీని దృష్ట్యా అన్న క్యాంటీన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. త్వరలో ప్రభుత్వం నుంచి ఆమోదం తెలిపిన వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ మంచినీటి పైపు కనెక్షన్ ను అతి తక్కువ ధరకే అందించాలని గుంటూరు మునిసిపాలిటీకి ప్రతిపాదించామని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి రూ.350 కోట్లు వెచ్చించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరువ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం నూతన పింఛన్ల మంజూరుకు సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏదైనా సందేహాలు ఉంటే తమ కార్యాలయంలో సంప్రదించాలని చెప్పారు. నగరంలో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాన్ని సమర్థవంతంగా చేపట్టడంతోపాటు ఆహ్లాదానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. పార్కులు, వాకింగ్ ట్రాక్ ల నిర్మాణం చేపడుతన్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులను బలపరచడం ద్వారా గుంటూరు నగర అభివృద్ధిని మరింత మెరుగ్గా సాధించేందుకు వీలుంటుందని తెలియజేసారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జిందాల్ భారతి విద్యా మందిర్ విజయం



**కొత్తవలస, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** విజయనగరం జిల్లా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఓ.పి. జిందాల్ భారతి విద్యా మందిర్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కొత్తవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీ పరీక్ష నిర్వహించినట్లు జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ ఎల్. సత్యారావు తెలిపారు. ఈ పరీక్షకు మండలంలోని ఏడు పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. జెడ్పీ హైస్కూల్ కొత్తవలస, జెడ్పీ హైస్కూల్ వియ్యంపేట, బి.ఆర్. అంబేద్కర్ గురుకులం వియ్యంపేట, అమరావతి స్కూల్ దేవాడ, సూర్యోదయ కాన్సెప్ట్ స్కూల్ నరపాం, కస్తూర్బా గాంధీ స్కూల్ తుమ్మికాపల్లి గేట్, ఓ.పి. జిందాల్ భారతి స్కూల్ అప్పన్నపాలెం విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో పరీక్షను విజయ ంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. ఈశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. విజేతలకు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను బహుమతిగా అందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## మానవత అధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు మొక్కలు పంపిణీ



**కర్లపాలెం, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** మానవత శాఖ బాపట్ల వారు కర్లపాలెం మండలం సమేటివారిపాలెంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ బోసు మాట్లాడుతూ నేటి సమాజానికి అవసరమైన ది చదువు, పర్యావరణ అని అన్నారు. ఆ రెండిటిని మానవతా శాఖ ద్వారా తమ వంతు తాము సమాజానికి సేవ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఆ శాఖ చైర్మన్ డాక్టర్ శరత్ బోసు, ప్రెసిడెంట్ గురజాల శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆశాఖ అధ్యక్షులు గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యత అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు, విద్యార్థిని విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి లత, కర్లపాలెం మానవత శాఖ చైర్మన్ టి సుబ్బారావు, లలిత బాబు డైరెక్టర్ఇన కొల్లు పోలీసురావు, బండ్రేటి రజిని తదితరులు పాల్గొన్నారు.

## కొరిటపాడు వాకింగ్ ట్రాక్ ఎన్నికలకు 'సిద్ధం'



**గుంటూరు, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు నగరం లోని కొరిటపాడు వాకింగ్ ట్రాక్ ఎన్నికలు హోరాహోరీగా జరుగుతున్నాయి. ఈమేరకు ప్రెసిడెంట్ అభ్యర్థి సింగంశెట్టి కోటేశ్వరరావు, ప్యానల్ సభ్యులు సురేంద్ర, రత్తయ్య, శ్రీనివాసరావు, నరసింహారావు మరియు సభ్యులు శుక్రవారం మీడియా తో మాట్లాడుతూ గతంలో పని చేసిన పాలకవర్గం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. వాకర్స్ కలిసి మెలిసి ఉంటున్న సమయంలో రాజకీయ లబ్ధి కోసం వివాదాలు సృష్టిస్తున్నారని తెలిపారు. ఆదివారం జరిగే ఎన్నికల్లో సింగంశెట్టి కోటేశ్వరరావు ప్యానల్ గెలుపు కోసం అందరూ సహకరించాలని కోరారు. తమ గెలుపుకు సహకరిస్తే కొరిటపాడు వాకింగ్ ట్రాక్ సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# రూ.1,272 కోట్లతో ఆరోగ్య వసతుల బలోపేతం

### రూ.249.50 కోట్లతో 22 కీలక ఆరోగ్య ప్రాజెక్టులు రేపు నడ్డా, చంద్రబాబు చేతుల మీదుగా శ్రీకారం
### ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి



**గుంటూరు, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాష్ట్రంలో వైద్య సేవలను బలోపేతం చేసేందుకు రూ.1,272 కోట్లతో చేపట్టిన ఆరోగ్య వసతుల పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం గుంటూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయవాడలో ఆరోగ్య ప్రాజెక్టులను ప్రారంభిస్తారని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో మెరుగైన వైద్యం అందించడంతోపాటు, వ్యాధులను తొలిదశలోనే గుర్తించేందుకు రూ.249.50 కోట్లతో పూర్తి చేసిన 22 కీలక ఆరోగ్య ప్రాజెక్టులను శనివారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందులో రూ.234.50 కోట్లతో 10 అత్యవసర చికిత్స కేంద్రాలు, రూ.15 కోట్లతో 12 సమగ్ర ప్రజా రోగ్య ప్రయోగశాలలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 24 అత్యవసర చికిత్స కేంద్రాలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే 10 పూర్తయ్యాయని మంత్రి చెప్పారు. సెప్టెంబరు నెలాఖరుకు మరో మూడు పూర్తి చేసి, మార్చి నాటికి మొత్తం 24 కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

**డిసెంబరులో 'సంజీవని' :** డిసెంబరులో రాష్ట్ర వ్యాప్తంగా 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించి ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులను అనుసంధానం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సమగ్రంగా అందేలా ఈ వ్యవస్థను రూపొందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 2,800 ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో తొలి మూడేళ్లలో కేంద్ర పథకం కింద రూ.28.80 కోట్లు మాత్రమే ఖర్చయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.250 కోట్లకు పైగా బకాయిలు చెల్లించి పనులను వేగవంతం చేసిందని తెలిపారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విష్ణువర్ధన్, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ పద్మావతి, గుంటూరు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుందరా చారి, జి జి హెచ్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్,డిఎంహెచ్ఓ కే విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

**మోదీ జన్మదినం సందర్భంగా 'సేవా సంకల్ప్ అభియాన్' :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల ప్రజాసేవ పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 17 వరకు దేశవ్యాప్తంగా 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహించనున్నట్లు భాజపా జాతీయ నేత, దక్షిణాది రాష్ట్రాల అభియాన్ ఇన్‌చార్జి, మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రజలకు కృతజ్ఞతలు చెప్పడం, వారి సమస్యలు, సూచనలు తెలుసుకోవడం, భవిష్యత్తు సేవకు ఆశీర్వాదం కోరడమే లక్ష్యమన్నారు. స్వర్ణాంధ్ర-2047, వికసిత భారత్‌లో ప్రజలను భాగస్వాములను చేయడమే ధ్యేయమన్నారు. సెప్టెంబరు 17న 'ఆశీర్వాద దీపం'తో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. రక్తదానం, ఆరోగ్యం, పరిశుభ్రత, సైబర్ మోసాలపై అవగాహన, అవయవదాన ప్రచారం తదితర 25 రకాల సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రతి కార్యకర్త రోజూ 25 నిమిషాలు సేవకు కేటాయించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఆరో తరగతి నుంచి పన్నెండో తరగతి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు సన్మానాలు నిర్వహిస్తామని చెప్పారు. 'సేవా గాథ', 'సేవా జ్యోతి', 'వికసిత భారత్ యాత్ర' ద్వారా యువతను, ప్రజలను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో అభియాన్ కార్యక్రమాల సమన్వయ బాధ్యతను జాతీయ నాయకత్వం తనకు అప్పగించిందని మంత్రి తెలియజేసారు.

## కర్లపాలెం గ్రామంలో 'ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు పర్యటనలు' కార్యక్రమం



**కర్లపాలెం, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామంలో శ్రీ పెద్దింటమ్మ తల్లి కల్యాణ మండపంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం చేపట్టిన "ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా ప్రజా దర్బార్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని బాపట్ల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్నారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తూ, ఆయా సమస్యల తీవ్రతను అక్కడికక్కడే అధికారులకు వివరించి, నిబంధనల ప్రకారం నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా ముందుకు సాగుతోందని, సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా నేరుగా వారి వద్దకే వచ్చి అర్జీలు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశ్నించే విద్యార్థులే.. శాస్త్రీయ సమాజాన్ని నిర్మిస్తారు

### ఎంఈఓ ఎన్ విజయ్ శ్రీ



**కర్లపాలెం, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రశ్నించే విద్యార్థులే శాస్త్రీయ సమాజాన్ని నిర్మిస్తారని కర్ల పాలెం మండల విద్యాశాఖ అధికారి ఎన్ విజయ శ్రీ టెస్టును ప్రారంభించారు. శుక్రవారం మండల స్థాయి చెకుము కి టాలెంట్ టెస్ట్ ను జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి ఇన కొల్లు పోలీసురావు ఆధ్వర్యంలోస్థానిక కర్లపాలెం మోడల్ ప్రైమరీ స్కూల్ యందు ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయశ్రీ,, ఎయు రాజుపాలెం ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి పాల్గొని విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహనకి ఈ చెకుముకి టెస్టు ఉపయోగపడు తుందన్నారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ సైన్స్ పట్ల పిల్లలకు ఆసక్తిని, సమాజం పట్ల శాస్త్రీయ దృక్పథా న్ని కలిగించేది. ఈ చెకుముకి ప్రతిభా పరీక్ష అన్నారు. పరీక్ష అనంతరం ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను పొందిన పాఠ శాలలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద పులుగు వారి పాలెం, ప్రథమ స్థానం, ఎంప రాజు పాలెం ద్వితీయ స్థానం, యాజలి తృతీయ స్థానం బహు మతులు పొందారు. ప్రైవేట్ పాఠశాలలో ప్రథమ స్థానం భార్గవి హై స్కూల్, ద్వితీయ స్థానం కెపి స్కూల్, తృతీయ స్థానం హైవే డు స్కూల్ వచ్చాయి. మండల స్థాయిలో గెలుపొందిన వీరికి జిల్లా స్థాయిలో జరుగు టాలెంట్ టెస్ట్ కి పంపిస్తామని నిర్వా హకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి శ్రీనివాసరావు, బాబుజి రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాఘవేంద్ర, కె విమలమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 38 శాతం రెన్యువల్ ఫీజు పెంపుపై బాపట్ల మద్యం వ్యాపారుల ఆందోళన !

### నష్టాల్లో ఉన్న వ్యాపారులపై అదనపు భారం మోపవద్దని ఎక్సైజ్ అధికారులకు వినతి
### ఏకపక్ష నిర్ణయాలతో వ్యాపారుల వెన్ను విరిచి నష్టాలపాలు చేయొద్దంటూ విజ్ఞప్తి



**బాపట్ల, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాష్ట్రంలోని మద్యం షాపుల లైసెన్సుల రెన్యువల్ విషయంలో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించవద్దని, ఇప్పటికే నష్టాల్లో ఉన్న వ్యాపారులకు రెన్యువల్ ద్వారా కొంత ఊరట కలిగించాలని బాపట్ల నియోజకవర్గంలోని ~4 మద్యం షాపుల లైసెన్సుదారులు విజ్ఞప్తి చేశారు. మరో ఏడాది పాటు రెన్యువల్ చేసే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, త్వరలో ఉత్తర్వులు జారీ చేయనున్న నేపథ్యం లో, తమ నిరసనను బహిరంగంగా వ్యక్తం చేశారు. గత ఏడాది చెల్లించిన వార్షిక ఎక్సైజ్ రుసుముపై అదనంగా 38 శాతం రెన్యువల్ ఫీజు చెల్లించాలనే ప్రతిపాదన తమకు తీవ్ర ఆర్థిక భారంగా మారుతుందని పేర్కొంటూ, తమ వెన్ను విరిచి నష్టాలపాలు చేయొద్దంటూ వాపోయారు. ఈ మేరకు బాపట్ల నియోజకవర్గానికి చెందిన మద్యం షాపుల లైసెన్సు దారులందరూ ఎక్సైజ్ శాఖ అధికారులను కలిసి తమ అభ్యంతరాలను, ఆర్థిక ఇబ్బందులను వివరించారు. వ్యాపార పరిస్థితులు రాష్ట్రవ్యాప్తంగా ప్రతికూలంగా ఉన్నప్పటికీ, బాపట్ల నియోజకవర్గంలోని మద్యం వ్యాపారుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని వారు తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలో జనాభాకు అనుగుణంగా కాకుండా అధిక సంఖ్యలో మద్యం షాపులు ఉండటంతో గత రెండు సంవత్సరాలుగా తీవ్ర పోటీ నెలకొని, అనేక మంది లైసెన్సుదారులు భారీ నష్టాలను చవిచూశారని పేర్కొన్నారు. గత పాలసీలో 20 శాతం మార్జిన్ వస్తుందనే ఆశతో లాటరీ ద్వారా షాపులను దక్కించుకున్న వ్యాపారులు, వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండటంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని తెలిపారు. లాటరీలో పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని కూడా తిరిగి రాబట్టలేకపోగా, పలువురు కనీసం లైసెన్స్ ఫీజును కూడా పూర్తిగా రాబట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత లైసెన్స్ రెన్యువల్ విధానంలో మరో 38 శాతం ఫీజు పెంపు తమపాలిట పెను శాపంగా మారి మరింత కృంగదీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నష్టాల్లో ఉన్న వ్యాపారులపై కొత్త పాలసీ గోరు చుట్టుపై రోకటి పోటులా మారుతుందని ఆవేదన చెందారు. కనీసం గత రెండేళ్ల నష్టాల నుంచి బయటపడేందుకు అవకాశం కల్పించాల్సిన సమయంలో అదనపు రెన్యువల్ ఫీజు విధించడం వల్ల వ్యాపారాన్ని కొనసాగించడం తమకు అత్యంత కష్టతరంగా మారుతుందని లైసెన్సుదారులు పేర్కొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎస్‌బిఐ ఉద్యోగులు నిరసన




**రేపల్లె, 11 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కేంద్ర ప్రభుత్వంతో బ్యాంకు ఉద్యోగులా యూనియన్స్ కి జరిగిన ఒప్పందాలను ఆమోదించాలని, ఖఖీదీఖ (యునైటెడ్ పోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్స్) ఇచ్చిన సమ్మెలో భాగంగా ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు శుక్రవారం సమ్మె నిర్వహించారు. రేపల్లె ఎస్బిఐ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద అన్ని యూనిట్స్ బ్యాంక్ ఉద్యోగులు పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగుల సంఘం రేపల్లె సెక్రటరీ రంజిత్ కుమార్, సీనియర్ ఉద్యోగులు గురు ప్రసాద్ లు మాట్లాడుతూ వారంలో 5 రోజుల పని దినాలు బ్యాంకింగ్ కోసం జరిగిన ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి, బ్యాంకుల వారీ సాధించిన ఫలితాలను బట్టి ఆ బ్యాంకులో క్రింది నుండి పై దాకా పనిచేసే ఉద్యోగులందరికీ పిఎస్ఐ బెనిఫిట్స్ అమలుచేయాలి,కానీ ప్రభుత్వం కేవలం కొంతమంది పై స్థాయిలో ఉండే అధికారులకు మాత్రమే పరిమితం బెనిఫిట్స్ పరిమితం చేస్తుంది,మిగతా 95శాతం మందిని స్కీం నుండి మినహాయిస్తూ ఆదేశాలు ఇవ్వటం వల్ల అనేకమంది మోసపోతున్నారు,పెన్షన్ స్కీమ్ మార్పుల వల్ల పెన్షన్స్ కోల్పోతున్నారు అని అన్నారు,న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 28 నుండి 30 వరకు,అప్పటికీ ప్రభుత్వ స్పందన లేకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళతామని అన్నారు.సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ బ్యాంకులు సాధించిన ఫలితాల్లో కొంతమంది ఉద్యోగులకి మాత్రమే ఫలితం వచ్చేలాగా తీసుకొచ్చిన ఆర్డర్స్ వల్ల ఉద్యోగుల మధ్య విభజన పెరగటం వల్ల బ్యాంకింగ్ సెక్టార్ కి నష్టం అని,ఉద్యోగుల ఐక్యతను కాపాడుకోవడానికి,న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం బ్యాంకు ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సిఐటియు పూర్తిగా మద్దతు ఇస్తున్నామన్నారు,కేంద్రప్రభుత్వం ప్రభుత్వ బ్యాంకులను విలీనం చేసి వాటిని ప్రైవేటీకరించే దిశగా జరుగుతున్న ప్రయత్నాలను బ్యాంకు ఉద్యోగులు ప్రజల సాయంతో తిప్పికొట్టాలి అన్నారు, ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చి ఉద్యోగులను నోరు మెదపకుండా చేసి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం కోసం ప్రయత్నిస్తున్న తరుణంలో ప్రభుత్వ రంగ బ్యాంకులను కాపాడటానికి జరుగుతున్న పోరాటంలో అందరూ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలు బ్యాంకు ఉద్యోగుల యూనియన్ సభ్యులు స్వామి, రామకృష్ణ, దుర్గ, హిమజా, సుజాత, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యాంత్రీకరణ పథకం

**రైతు కోరుకున్న పనిముట్టు.. నచ్చిన కంపెనీ నుంచే కొనుగోలు**

**మండలిలో మంత్రి తుమ్మల సమాధానం**

**హైదారాబాద్, సెప్టెంబర్ 11 :** రైతులు తమకు అవసరమైన వ్యవసాయ పనిముట్లను, తమకు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం యాంత్రీకరణ పథకాన్ని అమలు చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ యంత్ర పరికరాలు అందించడంతో పాటు, వారి అవసరాలు, డిమాండ్‌కు అనుగుణంగా యంత్రాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. శాసనమండలిలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. యాంత్రీకరణ పథకం కింద రైతులకు నాణ్యమైన, ప్రమాణాలు కలిగిన వ్యవసాయ యంత్ర పరికరాలను మాత్రమే అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. తయారీదారులు, సరఫరాదారులు అందించే ఉత్పత్తులను ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్స్టిట్యూట్ లేదా కేంద్ర వ్యవసాయ శాఖ (ఐసీఏఆర్) ద్వారా గుర్తింపు పొందిన సంస్థల వద్ద పరీక్షించిన తర్వాతనే రైతులకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. రైతుల భద్రత, యంత్రాల నాణ్యత, పనితీరు వంటి అంశాల్లో ఎలాంటి రాజీ లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. యాంత్రీకరణ పథకం కింద రైతులకు అందించే పరికరాలు వారు కోరుకున్న విధంగా లభించడం లేదని, సబ్సిడీపై అందించే యంత్రాలకు, మార్కెట్లో లభించే యంత్రాలకు తేడా ఉంటుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రస్తావించారు. సబ్సిడీ పరికరాలకు ఇచ్చే కొటేషన్ ధరలు, మార్కెట్ ధరల మధ్య వ్యత్యాసం ఉంటోందని పేర్కొన్నారు. డిమాండ్ ఉన్న యంత్రాలను ఎక్కువగా అందించాలని, డ్రోన్లను కూడా అధిక సంఖ్యలో అందించాలని కోరారు. దీనిపై మంత్రి తుమ్మల స్పందిస్తూ, ఎమ్మెల్సీ ప్రస్తావించిన అంశాలు గతంలో ఉన్న పరిస్థితులకు సంబంధించినవని, ప్రస్తుతం ఆ విధానం లేదని స్పష్టం చేశారు. రైతులు తమకు నచ్చిన పనిముట్టును, తమకు నచ్చిన కంపెనీ నుంచి కొనుగోలు చేసుకునే విధంగా ప్రస్తుత యాంత్రీకరణ విధానాన్ని రూపొందించామని తెలిపారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను వినియోగించుకోకుండా యాంత్రీకరణ పథకాన్ని నిలిపివేసిందని మంత్రి తుమ్మల తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించి తిరిగి అమలులోకి తీసుకొచ్చిందన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం ద్వారా రైతులపై శారీరక శ్రమ తగ్గడంతో పాటు, సాగు ఖర్చులు తగ్గి, సమయానికి వ్యవసాయ పనులు పూర్తయ్యే అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో యాంత్రీకరణ పథకం కోసం ప్రభుత్వం రూ.71 కోట్లు కేటాయించగా, రూ.63.11 కోట్లు ఖర్చు చేసి 15,565 వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో యాంత్రీకరణ పథకానికి రూ.147.91 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రైతుల డిమాండ్‌ను అనుగుణంగా, అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాలను యాంత్రీకరణ పథకం కింద సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యాంత్రీకరణ పథకం ద్వారా రైతులకు అందించే పరికరాలపై ప్రభుత్వం గణనీయమైన సబ్సిడీని అందిస్తోందని మంత్రి తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులు, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. రైతు తనకు నచ్చిన పనిముట్టును, తనకు నచ్చిన కంపెనీ దగ్గరే కొనుగోలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతుల తరఫున ఒక నిర్దిష్ట కంపెనీ నుంచి మాత్రమే యంత్రాన్ని కొనుగోలు చేయాలని నిర్దేశించడం లేదన్నారు. అదేవిధంగా, రైతులు మార్కెట్లో అందుబాటులో ఉన్న ప్రమాణాలకు అనుగుణమైన తమకు నచ్చిన పరికరాన్ని ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు. యాంత్రీకరణ పథకంలో పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. రైతులకు అందాల్సిన సబ్సిడీ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నామని చెప్పారు. దళారులకు, మధ్యవర్తులకు అవకాశం లేకుండా రైతుకు నేరుగా ప్రయోజనం అందేలా వ్యవస్థను రూపొందించామని తెలిపారు. రైతు తన అవసరానికి అనుగుణంగా పరికరాన్ని ఎంపిక చేసుకుని కొనుగోలు చేసుకునే అవకాశం ఉండటంతో పాటు, సబ్సిడీ కూడా నేరుగా రైతు ఖాతాలో జమ కావడం ద్వారా పథకం అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ యంత్ర పరికరాలను ఫ్యాక్టరీ వద్దే రైతులకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. తద్వారా ఆయిల్‌పామ్ సాగులో యాంత్రీకరణ పెంచి, రైతుల శ్రమను తగ్గించడంతో పాటు ఉత్పాదకతను పెంచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, రైతుల శ్రమను తగ్గించడం, సాగు ఖర్చులను తగ్గించడం, వ్యవసాయ పనులను సకాలంలో పూర్తి చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు యాంత్రీకరణ కీలకమని మంత్రి తుమ్మల అన్నారు. రైతులకు అవసరమైన పరికరాలను వారి డిమాండ్‌కు అనుగుణంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, నాణ్యత విషయంలో రాజీ పడకుండా, సబ్సిడీని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తూ పారదర్శకమైన, రైతు కేంద్రిత యాంత్రీకరణ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. రైతు ఏ పనిముట్టు కోరుకుంటున్నాడో, ఏ కంపెనీ పరికరం తనకు అనుకూలంగా ఉంటుందో నిర్ణయించుకునే స్వేచ్ఛ రైతుకే ఉండేలా ప్రభుత్వం విధానాలను రూపొందించిందని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక యాంత్రీకరణను మరింత విస్తరించి, రాష్ట్ర రైతాంగానికి మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరించే ప్రసక్తేలేదు

**శాసనసభలో మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడి**

**హైదారాబాద్, సెప్టెంబర్ 11 :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శాసనసభ సాక్షిగా తేల్చి చెప్పారు. పాలిటెక్నిక్ విద్యారంగంలో మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు గాను రూ. 8,000 కోట్లతో భారీ ఎత్తున కళాశాలలను అప్‌గ్రేడ్ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ మార్పుల వల్ల కళాశాలల ప్రైవేటీకరణ జరుగుతుందేమోనని విద్యార్థులు, అధ్యాపకులలో నెలకొన్న అనుమానాలు, అపోహలను తొలగించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎటువంటి భంగం వాటిల్లకుండా, సాంకేతిక విద్యను అందరికీ అందుబాటులో ఉంచడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న విమర్శలపై మంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణపై బిఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా విషప్రచారం చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా విధానంలో పారదర్శకత కోసం, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైతే జీవో 97 లో తగిన మార్పులు చేర్పులు చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. అంతేకాకుండా, కళాశాలల్లో ఎలాంటి ఫీజుల పెంపు ఉండదని, పేద విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను నిరంతరం అందిస్తామని మంత్రి వివేక్ అసెంబ్లీలో స్పష్టం చేశారు.

## తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

**కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్!**

**హైదారాబాద్, సెప్టెంబర్ 11 :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ మాజీ మంత్రి కొండా సురేఖకు స్వయంగా ఫోన్ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ సమావేశాలు కొనసాగుతున్న తరుణంలో, ఇన్‌ఛార్జ్ నేరుగా ఆమెతో మాట్లాడటం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని, చర్చను రేకెత్తిస్తోంది. ఈ ఫోన్ సంభాషణ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీలో జరుగుతున్న తాజా పరిణామాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. గతంలో తలెత్తిన కొన్ని వ్యక్తిగత అంశాలు మరియు అంతర్గత విభేదాలను పూర్తిగా పక్కనపెట్టి, భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల్లో తిరిగి ఉత్సాహంగా, చురుగ్గా పాల్గొనాలని మీనాక్షి నటరాజన్ ఆమెకు గట్టిగా సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన విషయం విదితమే.

# తమ్ముడు.. లెట్స్ దూ కుమ్మడు

**రేవంత్ రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని దోచేస్తున్నారు**

**రేవంత్ అధికారంలోకి వచ్చాక పెరిగిన దందాలు**

**పరాకాష్ఠకు చేరిన భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు**

**అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారు**

**గాంధీల పేరు చెప్పుకుని ఏలుతున్న గజదొంగలు**

**రాష్ట్రంలో మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం**

**సీఎం రేవంత్‌పై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**

**22ఏ జాబితా అనేది దురుద్దేశంతో చేసిన దుర్మార్గం**

**'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి'**

**కేవలం భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్**

**మంత్రి పొంగులేటి రాజీనామాకు హరీష్ రావు డిమాండ్**

**తెలంగాణ భవన్‌లో 22ఏ భూ బాధితులతో సమావేశం**



**హైదారాబాద్, సెప్టెంబర్ 11 :** తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తమ్ముడు.. లెట్స్ దూ కుమ్మడు అన్న రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెట్టాపట్టాల్‌వేసుకుని రాష్ట్రాన్ని దోచేసుకుంటున్నారని ఆరోపించారు. కొండల్, తొండల్, అనకొండల్ అంటూ రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి, పొంగులేటి వర్గీయులను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూ దందాలు, ల్యాండ్ కబ్జాలు పరాకాష్ఠకు చేరాయని, అస్మదీయులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారికంగా ఒక రెవెన్యూ వ్యవస్థ ఉంటే.. తెరవెనుక అదృశ్య శక్తులతో కూడిన మరో సమాంతర రెవెన్యూ సామ్రాజ్యం నడుస్తోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. ఫైళ్లు ఎవరి ఆదేశాల మేరకు కదులుతున్నాయో, అసైన్డ్ భూములు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. లగచర్లలో తమ అల్లుడికి భూములు కట్టబెట్టడానికి గిరిజనుల పొలాలను గుంజుకున్నారని, హైదరాబాద్ చుట్టూ ఉన్న రూ. వేల కోట్ల విలువైన 10 వేల ఎకరాల భూములపై సీఎం రేవంత్ రెడ్డి కన్ను పడిందని విమర్శించారు. మూసీ ముసుగులోనూ, ఫ్యూచర్ సిటీ పేరుతోనూ పెద్ద ఎత్తున రియల్ దందాకు తెరలేపారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కొంగరకలాన్‌కు ఫాక్స్‌కాన్ వంటి దిగ్గజ కంపెనీ తెచ్చి ప్రాంతపు రూపురేఖలు మార్చితే, రేవంత్ రెడ్డి మాత్రం రూ. 200 కోట్ల విలువైన భూమిని తన తమ్ముడికి చెందిన కంపెనీకి కేవలం రూ. 7 కోట్లకే అడ్డికి పావుశేరు లెక్కన కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. రూ. 1,000 కోట్ల మాయాజాలానికి తెరతీసి కొంగరకలాన్ భూములను కాజేసే కుట్ర జరుగుతోందన్నారు. భూములు ఇచ్చేందుకు నిరాకరించిన సామాన్యుల స్థలాలను ఉద్దేశపూర్వకంగానే నిషేధిత జాబితా అయిన 22ఏ కింద పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాకముందు రియల్ ఎస్టేట్ రంగానికి ఎలాంటి భరోసా లేదని, కానీ కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నీరు, విద్యుత్ సమస్యలను తీర్చి భూముల విలువను ఊహించని స్థాయికి తీసుకెళ్లారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు ఎకరం రూ. 5 లక్షలు ఉన్న భూమి కేసీఆర్ హయాంలో రూ. 50 లక్షలకు పెరిగిందని, దీంతో ప్రజలు భూమిపై పెట్టుబడులు పెట్టేందుకు ధైర్యంగా ముందుకు వచ్చారని తెలిపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో భూమి కనిపిస్తే బుక్క పెట్టు.. జాగా కనిపిస్తే పాగా వేయ్ అనే చందంగా దందాలు నడుస్తున్నాయని విమర్శించారు. గాంధీల పేరు చెప్పుకుని రాష్ట్రాన్ని ఏలుతున్న లీడర్లు గజదొంగల్లా మారారని ఆరోపించారు. గతంలో ధరణి పోర్టల్‌లో బయోమెట్రిక్ వేలిముద్ర పడితే తప్ప అంగుళం భూమి కూడా మారేది కాదని, కానీ నేటి కాంగ్రెస్ భూభారతి అవతారంలో భూముల గోల్‌మాల్‌ను యథేచ్ఛగా నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. సెక్షన్ 22ఏ ఆధారంగా ఓ ముఠాను ఏర్పాటు చేసుకుని అమాయక ప్రజల ఆస్తులను గుంజుకుంటున్న ఈ కుంభకోణంపై ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బాధితుల తరఫున బీఆర్ఎస్ పోరాడుతుందని, ప్రభుత్వం చేస్తున్న ఈ అక్రమాలపై న్యాయపరంగా, ప్రజాక్షేత్రంలోనూ నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన నిషేధిత భూముల జాబితా (22ఏ) వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో ప్రజల భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆయన ఆరోపించారు. . ప్రస్తుత ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి' పడుతోందని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనను పూర్తిగా పక్కనపెట్టి, కేవలం భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని హరీశ్ రావు దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై ప్రభుత్వం కన్నేశందని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఫోన్ చేస్తే చాలంటూ ప్రచారం చేసుకున్నారని, కానీ బాధితులు నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసినా ఎలాంటి న్యాయం జరగడం లేదని విమర్శించారు. మరోవైపు హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం, బడా బాబులు నిర్మించిన భారీ అక్రమ కట్టడాల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి నివాసాన్ని 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించుకున్న వారు, అదే జాబితాలో నానా ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజల భూములు మరియు ఇళ్లను ఎందుకు తొలగించడం లేదని సూటిగా నిలదీశారు. తక్షణమే పేదల ఆస్తులను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ముందుండి రాజీలేని పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# రేవంత్ డైరెక్షన్‌లోనే అంతా జరిగింది

**మహిళా ఎమ్మెల్యేలపై విచక్షణారహితంగా దాడి చేశారు**

**తెలంగాణలో దేశంలోనే ఎక్కడాలేని విధంగా కౌరవసభ**

**జాతీయ మహిళా కమిషన్‌కు సబితా ఇంద్రారెడ్డి ఫిర్యాదు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 11 :** తెలంగాణ అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఢిల్లీ వేదికగా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆమె జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌తో పాటు జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె, తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనలు దేశంలోనే ఎక్కడాలేని విధంగా కౌరవసభను తలపించాయని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, అయితే 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న తమను శాసనసభ లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని సబితా ఇంద్రారెడ్డి వాపోయారు. కనీసం మహిళా ప్రజాప్రతినిధులనైనా సభలోకి అనుమతించాలని విన్నవించినా పోలీసులు పట్టించుకోలేదని, మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగడమే కాకుండా, పురుష ఎమ్మెల్యేలను కిందపడేసి తొక్కేశారని ఆరోపించారు. ఈ తోపులాటలోనే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కిందపడిపోయారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ఆదేశాలతోనే పోలీసు బలగాలు తమపై ఈ స్థాయిలో విరుచుకుపడ్డాయని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. శాసనసభ లోపలైనా ఈ దాడిపై ప్రభుత్వం చర్చ జరుపుతుందని, సీఎం లేదా హోంమంత్రి బాధ్యత వహించి మాట్లాడతారని భావించామని, కానీ దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపైనే ఎదురు కేసులు బనాయించారని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేలను లైంగికంగా వేధించారంటూ అసత్య ఫిర్యాదులు చేయించడం, కేసీఆర్ నివాసం వద్దకు నిరసనకారులను పంపడం వంటివన్నీ సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే జరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో న్యాయం జరగక పోవడం వల్లే తాము ఢిల్లీకి వచ్చి జాతీయ కమిషన్లను ఆశ్రయించాల్సి వచ్చిందని, ఇది తెలంగాణ ప్రభుత్వానికి సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. వంద రోజుల్లో ఇస్తామన్న హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు మహిళా కానిస్టేబుళ్లను అడ్డుపెట్టుకుని 'శిఖండి రాజకీయాలు' చేస్తోందని ధ్వజమెత్తారు. 22ఎ పేరుతో కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి భారీ భూదందాకు తెరలేపారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఈ దాడుల ఘటనలపై సమగ్ర లేఖలు రాస్తున్నామని, కాంగ్రెస్ నాయకత్వం దీనిపై వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

# చెరువుల హద్దులకు రక్షణ కవచం...

**మత్స్యకారుల బతుకులకు భరోసా**

**ఎఫ్‌టీఎల్ హద్దుల పరిరక్షణపై రాజీ పడబోం**

**శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదారాబాద్, సెప్టెంబర్ 11 :** చెరువు నిండితే పల్లె పచ్చబడుతుందని, మత్స్యకారుడి వల నిండితే అతని కుటుంబంలో వెలుగులు విరుస్తాయని, అందుకే చెరువులు, కుంటలు, ఇతర జలవనరుల పరిరక్షణతోపాటు వాటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల జీవనోపాధిని కాపాడటాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా భావిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. చెరువుల పూర్తి నీటిమట్టం---ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) హద్దులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని, జలవనరుల ఆక్రమణలను ఉపేక్షించబోమని ఆయన శాసన మండలి వేదికగా ప్రకటించారు. శుక్రవారం శాసన మండలిలో జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన అంశాలకు మంత్రి సమాధానమిచ్చారు. చెరువుల ఎఫ్‌టీఎల్ హద్దులు దెబ్బతిన్నా, జలవనరులు ఆక్రమణలకు గురైనా, వాటిపై ఆధారపడి జీవించే మత్స్యకార కుటుంబాలకు నష్టం వాటిల్లినా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని చెప్పారు. సభ దృష్టికి తీసుకొచ్చిన నిర్దిష్ట సమస్యను నీటిపారుదల శాఖ అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. వారం రోజుల్లోగా సంబంధిత చెరువును సందర్శించి, జలవనరుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, స్థానిక మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి అవసరమైన కార్యాచరణపై నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. "చెరువులు, వాటి ఎఫ్‌టీఎల్ హద్దుల పరిరక్షణకు నేను సంపూర్ణంగా కట్టుబడి ఉన్నాను. ఎక్కడైనా ఎఫ్‌టీఎల్ హద్దులు దెబ్బతిన్నా, ఆక్రమణలు జరిగినా, మత్స్యకారులకు అన్యాయం వాటిల్లినా నిర్దిష్ట వివరాలను నా దృష్టికి తీసుకురండి. ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి సభకు భరోసా ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడిన సమయంలో సుమారు 2,150గా ఉన్న మత్స్య సహకార సంఘాల సంఖ్య ప్రస్తుతం ఆరు వేలకు పైగా పెరిగిందని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా సంఘాల సభ్యత్వం సుమారు రెండు లక్షల నుంచి 6.5 లక్షలకు చేరిందని వివరించారు. చెరువులు, ఇతర జలవనరుల పరిరక్షణలో మత్స్య సహకార సంఘాలకు మరింత క్రియాశీలమైన పాత్ర కల్పిస్తూ సమగ్ర విధానాన్ని రూపొందించాలని సభ్యులు కోరారు. జలవనరుల ఆరోగ్యంతోనే మత్స్యకారుల జీవనోపాధి ముడిపడి ఉన్నందున, చెరువుల పర్యవేక్షణ, చేప పిల్లల సంరక్షణ, ఆక్రమణలు లేదా ఇతర ముప్పులను తక్షణమే ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో మత్స్యకార సంఘాలు స్థానిక సంరక్షకులుగా సమర్థవంతమైన పాత్ర పోషించగలవని సూచించారు. రాష్ట్రంలోని అన్ని చెరువులకు పరిరక్షణ, నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇటువంటి కమిటీలు పనిచేశాయని, అనంతర కాలంలో ఆ వ్యవస్థ నిలిచిపోయిందని తెలిపారు. జలవనరుల సమర్థ నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ, ఆక్రమణల నిరోధానికి కమిటీల వ్యవస్థను పునరుద్ధరించాలని వచ్చిన సిఫారసుల మేరకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 44 వేల చెరువులకు జియో ట్యాగింగ్ పూర్తయిందని మంత్రి తెలిపారు. ఈ సమగ్ర సమాచార వ్యవస్థ చెరువుల స్థితిగతులను పర్యవేక్షించడంతోపాటు వాటి పరిరక్షణకు అవసరమైన కార్యాచరణ రూపొందించేందుకు బలమైన ప్రాతిపదికగా ఉపయోగపడుతుందని చెప్పారు. చెరువుల పరిరక్షణకు అదనపు నిధులు అవసరమైతే వాటిని సమకూర్చేందుకు ప్రభుత్వం వెనుకాడబోదని స్పష్టం చేశారు. చెరువుల సంరక్షణ, ఎఫ్‌టీఎల్ హద్దుల పరిరక్షణ, మత్స్యకారుల జీవనోపాధికి భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్య అంశాలని పునరుద్ఘాటించారు. నల్లగొండ జిల్లాలోని నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని డిసెంబర్ 2027 నాటికి సంపూర్ణంగా పూర్తి చేసి, సుమారు 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసన మండలి సాక్షిగా విస్పష్టమైన హామీ ఇచ్చారు. నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా గుర్తించిందని చెప్పారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించుకున్న గడువులోగా రెండు దశలను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. తొలి దశలో జూన్ 2027 నాటికి 7,800 ఎకరాలకు సాగునీరు అందిస్తామని, మిగిలిన సుమారు 16 వేల ఎకరాలకు డిసెంబర్ 2027 నాటికి నీరందించి మొత్తం 24 వేల ఎకరాల ఆయకట్టును సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. "సభాముఖంగా విస్పష్టమైన హామీ ఇస్తున్నాను. మొదటి దశను జూన్ 2027 కంటే ముందుగానే పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. డిసెంబర్ 2027 నాటికి మొత్తం ప్రాజెక్టును పూర్తి చేసి, 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకం పనులకు కేవలం రూ.25.42 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు రూ.310.681 కోట్లు విడుదల చేసి, దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టు పనులకు వేగం పెంచిందన్నారు. తాను స్వయంగా రెండుసార్లు ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించానని, నీటిపారుదల శాఖ కార్యదర్శి కూడా రెండుసార్లు సందర్శించి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారని తెలిపారు.

# ప్రపంచ జనాభాలో సగభాగం బ్రిక్స్ దేశాలవే

- బ్రిక్స్ బ్యాంక్‌తో యూఎస్ డాలర్ కు ప్రత్యామ్నాయం
- ప్రపంచ వాణిజ్యానికి సాగర మార్గాలే కీలకం
- ప్రధాని మోడీ ప్రకటన
- ప్రపంచ ఆర్థిక ఉత్పత్తిలో 40 శాతం బ్రిక్స్ దేశాల నుంచే
- జీ-7 కూటమికి రష్యా అధ్యక్షుడు పుతిన్ చురకలు
- బ్రిక్స్ బిజినెస్ ఫోరం సాక్షిగా అమెరికాపై నేతల పరోక్ష దాడి
- సభ్య దేశాలు వాణిజ్యంలో జాతీయ కరెన్సీలే వాడాలి
- ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పిలుపు
- పుతిన్‌తో మోడీ 45 నిమిషాల భేటీ
- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చ
- ఒకే కారులో ఆయనతో ప్రయాణం
- తిరుక్కురళ్ గ్రంథం బహూకరణ




**న్యూఢిల్లీ:** వివాదాల పరిష్కారానికి చర్చలు. దౌత్యమే ముందడుగు అని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో శుక్రవారమిక్కడ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో జరిగిన ద్వైపాక్షిక భేటీలో ఈ విషయాన్ని మోడీ తేల్చి చెప్పారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం ఇరువురు నాయకులు రాజకీయ, ఆర్థిక, రక్షణ, ఇంధన, అంతరిక్ష, నైపుణ్య చలనం, ప్రజల నుంచి ప్ర జలసంబంధాల్లో ద్వైపాక్షిక సహకార పురోగతిని సమీక్షించా రు. వాణిజ్యం, రక్షణ, ఇంధ నం, అంతరిక్షం, ప్రజా సంబంధాలు వంటి రంగాల్లో భారత్, రష్యాల మధ్య ప్రత్యేక, విశిష్ట వ్యూహాత్మక భాగస్వా మ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు చర్చించారు. పశ్చిమాసియా యుద్ధం, నల్ల సముద్ర ప్రాంతంలోని సంఘర్షణలు సముద్ర వాణిజ్యాన్ని, భారతీయ నావికుల భద్రతను ఎలా ప్రభావితం చేస్తున్నాయో కూడా ఇరువురు చర్చించారు. ఈ నేపథ్యంలో చర్చలు, దౌత్యమే వివాదాల పరిష్కారానికి మార్గం అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటిం చారు. శాంతి ప్రయత్నాలకు సహకరిం చడానికి భారత్ సిద్ధంగా ఉందని కూడా ఆయన తెలిపారు. భారత్ అధ్యక్షతన జరుగుతున్న ట్రిక్స్ సదస్సులో భారత్-రష్యా బహుపాక్షిక సహకారం పైనా నేతలిద్దరూ అభిప్రాయా లు పంచుకున్నారు. 18వ బ్రిక్స్ నవచ్చు సెప్టెంబరు 12, 18 తేదీల్లో న్యూఢిల్లీలో భారత్ మండపంలో జరుగుతుం ది. భారత్ 2026 బ్రిక్స్ ఆధ్యక్ష దేశం. రష్యా అధ్యక్షుడు మూడు రోజుల పర్యటనలో ఉ న్నారు. ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత రష్యా వెలుపల జరిగే బ్రిక్స్ సదస్సులో ఆయన వ్యక్తిగతంగా పాల్గొనడం ఇదే మొదటిసారి. మోడీ, పుతిన్ల మధ్య భేటీ దాదాపు 45 నిమిషాలు సాగిందని అధికార వర్గాలు వెల్లడించాయి. 24వ భారత్-రష్యా వార్షిక సదస్సుకు ప్రధానమంత్రిని పుతిన్ రష్యాకు ఆహ్వానించారు. ఆ ఆహ్వానాన్ని మోడీ స్వీకరిం చారు. సదస్సు తేదీలను దౌత్య మార్గాల ద్వారా నిర్ణయిస్తారు. భేటీ తర్వాత ఇరువురు నాయ కులు రష్యా అధ్యక్షుడి సాయుధ వాహనంలో కలిసి భారత్ మండపం వైపు వెళ్లారు. ఇది ఇటీవలి సంవత్సరాల్లో వారు కలిసి ప్రయాణించిన నాలుగో సందర్భం. రష్యా అధ్యక్షుడితో భేటీలో రష్యన్ అనువా దంలో తిరుక్కు రళ్ గ్రంథాన్ని పుతిన్కు మోడీ బహూకరించారు. రెండు వేల ఏళ్ల క్రితం తిరువళ్ళువర్ రాసిన ఈ గ్రంథం మాన వ జీవితాన్ని సమగ్రంగా వివరిస్తుందని, రష్యన్ అనువాదం ప్ర జల మధ్య సంబంధాలను పెంచుతుందని ఆయన అన్నారు.




### జీ-7కు పుతిన్ చురకలు

బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్లో రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రసంగిస్తూ గత ఐదేళ్లలో ప్రపంచ ఆర్థిక ఉత్పత్తిలో 40 శాతానికి పైగా బ్రిక్స్ దేశాల నుంచే వచ్చిందని. ఏడు దేశాల సమూహం (జీ-7) వాటా 29 శాతమేనని చెప్పారు. బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ లో ప్రధానమంత్రి మోడీ ప్రసంగిస్తూ బ్రిక్స్ దేశాలు ప్రపంచ జనాభాలో 50 శాతం. ఆర్థిక ఉత్పత్తిలో 40 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 25 శాతానికి పైగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక ఉత్పత్తి రెండున్నర రెట్లు పెరిగితే బ్రిక్స్ ఆర్థిక ఉత్పత్తి దాదాపు నాలుగున్నర రెట్లు పెరిగిందని చెప్పారు. సముద్ర మార్గాలు సురక్షితంగా ఉంటేనే ప్రపంచ వాణిజ్యం ముందుకు వెళ్తుందని, సరఫరా మార్గాలు తెరిచి ఉ ండాలని, నావికులు క్షేమంగా ఉండాలని మోడీ చెప్పారు. హోర్ముజ్ జలసంధిలో ఓడలపై దాడుల నేపథ్యంలో నావిగేషన్ స్వేచ్ఛ. నావికుల భద్రతకు భారత్ గట్టి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.

### సంక్లిష్టదశలో ప్రపంచం: ఇరాన్

ప్రపంచం సంక్లిష్ట దశలో ఉందని, సభ్యదేశాలు వాణిజ్యం లో జాతీయ కరెన్సీలు వాడాలని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ పిలుపునిచ్చారు. బ్రిన్ బిజినెస్ ఫోరమ్లో ప్రసంగిస్తూ ఏ దేశమూ ఆర్థిక సాధనాలపై గుత్తాధిపత్యం సాధించి, మరో దేశం సక్రమ వాణిజ్యాన్ని అడ్డుకోని వాతావర ణాన్ని బ్రిక్స్ కల్పించాలని కోరారు. ఆర్థిక స్థితిస్థాపకతపై దృష్టి పెట్టాలని చెప్పారు. బ్రిక్స్ సభ్యదేశాలకు డాలర్ నుంచి విముక్తి కల్పించడానికి, అమెరికా ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి బ్రిక్స్ బ్యాంకు ఏర్పాటైందని ఆయన అన్నారు.

### మోడీతో ఇరాన్ అధ్యక్షుడి భేటీ

ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో రెండు వారాల్లో రెండోసార్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశం శుక్రవారం న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో జరిగింది. పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇరాన్ అధ్యక్షుడు భారత్కు రావడం ఇది మొదటిసారి. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రాంతీయ సుస్థిరతను ప్రధానమంత్రి లేవనెత్తారు. నావికుల భద్రత భారత్కు అత్యంత ప్రాధాన్యత ను ఇస్తుందని చెప్పారు.

### వాన ముప్పు

బ్రిక్స్ సదస్సుకు ఒక రోజు ముందు శుక్రవారం ఢిల్లీలో భారీ వర్షం, బలమైన గాలులు వీచా యి. సెప్టెంబరు 12, 13 తేదీల్లో 18వ బ్రిక్స్ సదస్సుఇక్కడే జరుగుతుంది. భారత వాతావరణ శాఖ ప్రకారం నగరంలో పలు ప్రాంతాల్లో ఉరు ములు, మెరుపులతో వర్షం కురిసింది. గాలుల వేగం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు ఉ ంది. సదస్సు కోసం వేసిన అలంకరణలను ఈ గాలులు కూల్చేశాయి. రాజధానిలో విదేశీ నాయకులు, ప్రతినిధి బృందాల రాక కోసం విస్తృత ఏర్పాట్లు, భద్రత చర్యలు సాగుతున్నాయి. మేఘావృతం, వర్షం, ఉరుములు రానున్న రోజుల్లో కొనసాగుతాయని వాతావరణ శాఖ ఇంతకుముందే చెప్పింది. తేమ. వాతావరణ అస్థిరత బలమైన గాలులకు కారణమవుతా యని ఢిల్లీ వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త డి ఆర్ పట్నాయక్ వివరించారు. సెప్టెంబరు 12న సదస్సు మొదలయ్యేనాటికి వాతావరణం అస్థిరంగానే ఉండవచ్చు. మేఘావృతం. చాలా చోట్ల తేలికపాటి వర్థం, కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. హోటళ్ళు, విమానాశ్రయం, భారత్ మండపం మధ్య ప్రయాణానికి ఇది అదనపు ఇబ్బంది కావచ్చు. దృశ్యమానత తగ్గితే మరింత కష్టం. వాతావరణ శాఖ అంచనా ప్రకారం సెప్టెంబరు 12న చాలా చోట్ల తేలికపాటి వర్షం, కొన్ని చోట్ల ఒక మోస్తరు వర్షం, ఉరుములు, మెరుపులు ఉ ండవ చ్చు. సెప్టెంబరు 13న కొన్ని చోట్ల చాలా తక్కువ నుంచి తేలికపాటి వర్షం పడవచ్చు. సదస్సు కోసం ఇప్పటికే విస్తృత ట్రాఫిక్ ఆంక్షలు, భద్రత ఉన్నా యి. భారత్ మండపం, హోటళ్లు విమానాశ్రయం మార్గా ల్లో రాకపోకలు నియంత్రణలో ఉంటాయి. తీవ్ర వర్షం వస్తే తాత్కాలిక నీరు నిల్వ, నెమ్మది రాకపోకలు, తక్కువ దృశ్యమా నత వల్ల అతిథి నాయకుల కదలికలు కష్టమవుతాయి. సదస్సుకు ముందు వృత్తాకారాలు, మొక్క లు, అలంకర ణ దీపాలు, బ్రిల్సి ప్రత్యేక అమరికలు పెట్టారు. శుక్రవారం వాతావరణం తాత్కాలిక బహిరంగ అమరికలు ఎంత సున్నితమో చూపింది. భారత్ మండపం వద్ద జెండా స్తంభాలు, బ్యానర్లు కూలడం రాత్కాలిక నిర్మాణాలపై నిఘా కొనసాగించాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. సెప్టెంబరు 12, 13లో వర్షం, ఉరుములు సాధ్యమే కాబట్టి వారాంతంలో దేశాధినేతల కార్యకలాపాలు, అస్థిర వర్షాకాల వాతావరణం కలిసి ఉంటాయి. అతిథి నాయకుల కదలికలు, భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లతో పాటు వాతావరణ అంతరాయాలను నిర్వహిం చడం అధికారులకు సవాలుగా మారుతుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# నేటి నుంచే బ్రిక్స్ సమావేశాలు

బ్రిక్స్ కూటమి 18వ శిఖరాగ్ర సదస్సుకు ఢిల్లీలోని భారత్ మండపం సర్వ సన్నద్ధమైంది. భారత్ అధ్యక్ష తన శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు చర్చలు జరగనున్నాయి. ఇటీవలికాలంలో బ్రిక్స్ కూటమిని విస్తరించిన నేపథ్యంలో... 11 సభ్యదేశాలు, 10 భాగ స్వామ్య దేశాలతోపాటు మరో 11 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు. ప్రపంచ దేశాల అధినేతల హాజరు నేపథ్యంలో ఢిల్లీ వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం, ఇరాన్, పశ్చిమాసియా సంక్షోభం, ఇంధన భద్రత, ప్రపంచ వాణిజ్యం, డాలర్ ఆధిపత్యం, బహుళ ధ్రువ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, కృత్రిమ మేధ, ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థ లపై ఇటీవలి సంక్షోభాల ప్రభావం తదితర అంశా లపై బ్రిక్స్ సమావేశాల్లో చర్చించనున్నారు. రష్యా. ఇరాన్ అధ్యక్షులు పుతిన్, పెజెష్కియాన్తోపాటు దక్షి ణాఫ్రికా, ఈజిప్ట అధ్యక్షులు సిరీల్ రామఫోసా. అబ్దుల్ పతా అల్సెసీ, తదితరులు శుక్రవారమే ఢిల్లీకి చేరుకున్నారు.

# నేడు భారత్‌కు జిన్ పింగ్

**న్యూఢిల్లీ :** దీర్ఘ విరామం తర్వాత చైనా అధ్యక్షుడు జి జిన్పింగ్ భారత్కు వస్తున్నారు. మనదేశం ఆతిథ్యం ఇస్తున్న బ్రిక్స్ సదస్సులో పాల్గొ నేందుకు శనివారం ఆయన ఢిల్లీకి చేరుకుంటారు. రెండు రోజుల సదస్సు సందర్భంగా భారత్, చైనా అధినేతలు సమావేశమయ్యే అవకాశం ఉంది. జిన్ పింగ్ చివరిగా 2019లో భారత్లో పర్యటించారు. అనంతర పరిణామాలతో ఇరుదేశాల సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది. 2020లో గాల్వాన్ లోయలో భారత, చైనా సైనికులు పరస్పరం ఘర్షణకు దిగారు. ఆ తర్వాత నుంచి దౌత్య సంబంధాలు క్రమంగా క్షీణిస్తూ వచ్చాయి. తిరిగి సాధారణ పరిస్థితులు నెల కొని, వాణిజ్య బంధం బలపడేలా ఇరుదేశాల సంబం ధాల్లో కొత్త ఊపును జిన్పింగ్ పర్యటన తెస్తుందని భావిస్తున్నారు.

# కాంగ్రెస్‌లో ‘బ్రిక్స్’ రగడ

### సదస్సుపై చిదంబరం విమర్శలకు శశి థరూర్ కౌంటర్

**న్యూఢిల్లీ :** బ్రిక్స్ సదస్సు సాక్షిగా కాంగ్రెస్ శిబిరంలోని విభేదాలు మరోసారి బయటపడ్డాయి. బ్రిక్స్ సదస్సు వల్ల దేశానికి ఒరిగే దేమీ లేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం చేసిన వ్యాఖ్యలను ఆ పార్టీ ఎంపీ శశి థరూర్ తప్పుబట్టారు. గ్లోబల్ సౌత్లోని 100 దేశాల్లో అతి కీలకమైన 11 దేశాలు పాల్గొంటున్న సదస్సుకు భారత్ నేతృత్వం వహించడం చిన్న విషయం కాదని థరూర్ అన్నారు. భిన్న ఆలోచనలు, ధోరణులు, దృక్పథాలు కలిగిన ఇన్ని దేశాలతో భారత్ జరిపే సమావేశా లకు, కుదుర్చుకునే ఒప్పందాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇది దేశ దౌత్య శక్తికి అద్దం పడే విషయం అని తెలిపారు. చిదంబరానికి థరూర్ కౌంటరు పై బీజేపీ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ గుట్టును ఆ పార్టీ వారే బయట పెట్టారని బీజేపీ జాతీయ మీడియా కో-ఇన్చార్జ్ ప్రతీప్ భండారీ వ్యాఖ్యానించారు. చిదంబరాన్ని కోపంతో ఉన్న మేనమామ'గా భండారీ ఎద్దేవా చేశారు. రాహుల్గాంధీ ఆదేశాలతో బ్రిక్స్ సదస్సును వ్యతి రేకిస్తున్న ఆయన అసలు రంగును దరూర్ బయటపెట్టారన్నారు.

# 2027 మార్చికల్లా హైవేలపై టోల్ బ్యారియర్లు లేని ప్రయాణం

### ఫాస్టాగ్తో ఏటా 25 వేల కోట్ల అదనపు లబ్ధి: గడ్కరీ

**ముంబై:** వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై టోల్ బ్యారియర్లు (అడ్డంకులు) లేని ప్రయాణం అందుబాటులోకి రానుందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఎలక్ట్రానిక్ టోల్ వసూలు వ్యవస్థ ఫాస్టాగ్ పూర్తి స్థాయి అమలుతో ఏటా రూ.25 వేల కోట్ల అద నపు లబ్ది చేకూరుతుందని వెల్లడించారు. శుక్ర వారం ముంబైలోని గ్లోబల్ ఫిన్టెక్ ఫెస్ట్ సద స్సులో గడ్కరీ మాట్లాడారు. ఫాస్టాగ్ వ్యవస్థ పూర్తిస్థాయిలో అందుబాటు లోకి వస్తే కేవలం తమ శాఖ ద్వారానే భారత ప్రభుత్వానికి ఏటా రూ.20 వేల కోట్ల నుంచి 25 వేల కోట్ల మేర అదనపు ప్రయోజనం చేకూరుతుం దని చెప్పారు. ఫాస్టాగ్ విధానం తేవడం వల్ల ఇప్పటికే టోల్ బూత్ల ఆదాయం 10%(దాదాపు రూ.7 వేల కోట్లు) పెరిగి.. రూ.82 వేల కోట్లకు చేరిందన్నారు. 2027 మార్చి నాటికి హైవేలపై ఉన్న టోల్ బూత్లన్నీ బ్యారియర్ ఫ్రీగా (వాహనాలు ఆపకుండానే టోల్ చెల్లించే వ్యవస్థ) మార నున్నాయని వివరించారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి 70% టోలిగేట్లలో ఈ విధానం అమలులోకి రానుందన్నారు. ఈ విధానంతో టోల్ బూత్ నిర్వహణ వ్యయం ప్రస్తుతమున్న 12-15 శాతం ఉంచి 2-3 శాతా నికి తగ్గుతుందని చెప్పారు. అలాగే టోలేట్ల వద్ద వాహనదారులు వేచి చూడాల్సిన అవసరం ఉండదని.. దీంతో వాహనదారుల విలువైన సమయం ఆదా అవుతుందని వెల్లడించారు. ఇలా వేచి ఉండే సమయం తగ్గడం వల్ల ఏడాదికి సుమారు రూ.5,250 కోట్ల విలువైన ఇంధనం ఆదా అవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. మొబైల్ నంబర్ పోర్ట బిలిటీ తరహాలోనే కొత్త బ్యాంకు ఖాతా తీసుకున్నా పాత ఫాస్టాగ్ని వాడు కునేలా వన్ ట్యాగ్ సదుపాయాన్ని గడ్కరీ ప్రారంభించారు.

# కీలకబిల్లుల ఆమోదానికి పార్లమెంట్ ప్రత్యేక భేటీ!

### వర్షాకాల సెషన్ ప్రోరోగ్ కాకపోవడంతో ఇంకా అవకాశం

**న్యూఢిల్లీ :** కీలకమైన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల ఆమోదానికి పార్లమెంట్ మళ్లీ ప్రత్యేకంగా సమావేశమవుతుం దని అధికార వర్గాలు చెప్పాయి. ఈ వర్షాకాల సెషన్లోనే ప్రత్యేక భేటీ నిర్వహించే అవకా శాలు ఇంకా ఉన్నాయని ఆ వర్గాలు తెలిపాయి. వర్షాకాల సమావేశాలు ప్రోరోగ్ కాకపోవడమే దానికి కారణమని పేర్కొన్నాయి. ప్రత్యేక సమా వేశం వద్దని ప్రభుత్వం భావిస్తేనే ప్రోరోగ్ చేసే అవకాశం ఉందని వెల్లడించాయి. బ్రిక్స్ సదస్సు తర్వాత పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడిం చాయి. ఒకవేళ ప్రత్యేక సమావేశం నిర్వహించా లని భావిస్తే అది శరన్నవరాత్రుల సమయంలో ఉండొచ్చని, మహిళా శక్తికి సంకేతంగా భావించే దుర్గా పూజ సమయంలో మహిళా బిల్లు ఆమో దించవచ్చని ఆ వర్గాలు అంచనా వేశాయి. 131వ రాజ్యాంగ సవరణ బిల్లులో భాగంగా మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ బిల్లును కూడా ప్రవేశపెట్టగా, ఏప్రిల్లో నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుకు కావాల్సిన మూడింట రెండొంతుల మోజారిటీ పొందలేకపో "యిన విషయం తెలిసిందే. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందడానికి లోక్ సభలో 360మంది, రాజ్యసభలో 164 మంది సభ్యుల మద్దతు అవసరం. అయితే ఇటీవల మారిన రాజ కీయ పరిణామాల నేపథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఆ నంబర్లకు చేరువైంది. పశ్చిమబెంగాల్లో అధి కారం చేపట్టి బీజేపీ బలపడింది. అలాగే డీఎం కేకు చెందిన 22 మంది లోక్సభ ఎంపీల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తోంది.

# ఎల్నినోతో చక్కెర ఉత్పత్తిలో తగ్గుదల!

**న్యూఢిల్లీ :** ఎల్నినో వాతావరణ పరిస్థి తుల కారణంగా వచ్చే సీజన్ (2026-27)లో భారతదేశంలో చక్కెర ఉత్పత్తి తగ్గనుంది! 2027 సెప్టెంబరుతో ముగిసే ఏడాదిలో దేశంలో మొత్తం చక్కెర ఉత్పత్తి 29-31 మిలియన్ టన్నుల మధ్య ఉంటుందని వ్యాపారులు, విశ్లే షకులు, మిల్లు యాజమాన్యాల అంచనాలపై చేసిన సర్వే ఆధారంగా బ్లూమ్బర్గ్ నివేదించింది. ప్రస్తుత సీజన్లో ఇది 31 మిలియన్ టన్నులుగా ఉంటుందని ఇండియన్ షుగర్ అండ్ బయోఎనర్జీ మాన్యుఫాక్చరర్స్ అసోసియే షన్ అంచనా వేసింది. చక్కెర ఉత్పత్తిలో భారత్ ప్రపం చంలోనే రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో వచ్చే సీజ న్లో చక్కెర ఉత్పత్తి పడిపోనుందన్న అంచనాల నేప ధ్యంలో ఇది సరఫరా వ్యవస్థలను మరింత కఠినతరం చేయనుంది. బలపడుతున్న ఎల్నినో ఆసియా అంతటా పంటలపై ప్రభావం చూపుతుందని, దీని వల్ల సుమారు 2.6 లక్షల టన్నుల ప్రపంచస్థాయి కొరత ఏర్పడవచ్చని ఇంటర్నేషనల్ షుగర్ ఆర్గనైజేషన్ ఈ ఏడాది మేలో హెచ్చరించింది. కాగా, 2026-27 సీజన్లో ఉత్పత్తి తగ్గనుం దన్న అంచనాల నేపథ్యంలో ఈ ఏడాది న్యూయార్క్ ముడి చక్కెర ఫ్యూచర్స్ ధరలు 30శాతం పెరిగాయి.

# బాబ్ ఎల్ మాండెబ్పై హుతీల గురి

### కీలక జలసంధి సమీపంలోని దీవి స్వాధీనం

**దుబాయ్ :** అమెరికా-ఇరాన్ యుద్ధంతో హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకారవాణాకు తీవ్ర విఘాతం కలుగుతున్న తరుణంలోనే.. ఆ ప్రాంతంలోని మరో కీలక జలసంధి ప్రమాదంలో పడింది. నౌకల ద్వారా ప్రపంచంలో జరుగుతున్న సరుకు రవాణాలో 12% వాటా కలిగిన బాబ్ ఎల్ మండెబ్ జలసంధిపై యెమెన్లోని తిరుగుబాటు హుతీలు పట్టు బిగిస్తున్నారు. ఎర్ర సము ద్రాన్ని అరేబియా సముద్రంతో కలిపే ఈ సన్నని జల మార్గం ఆసియా- యూరప్ దేశాల మధ్య సరుకు రవాణా చేయటంలో అత్యంత కీలకమైంది. ఈ జలసంధికి సమీ పంలో ఉన్న మయున్ (పెరిమ్) అనే ద్వీపాన్ని హుతీలు గురువారం స్వాధీనం చేసుకున్నారు. సౌదీ అరేబియాతో హుతీలు భీకరంగా పోరాడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ జలసంధి ద్వారా వెళ్లే సౌదీ చమురు నౌక లపై దాడులు చేస్తామని హుతీలు హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధిలో నౌకలను ఇరాన్ అడ్డుకోవటంతో సౌదీ తన చమురును బాబ్ ఎల్ మాండెబ్ నుంచి తరలి స్తోంది. తాజాగా ఆ మార్గం కూడా ప్రమాదంలో పడ టంతో అంతర్జాతీయంగా ఆందోళన పెరుగుతోంది. ఎర్ర సముద్రం వెంట ఉన్న యెమెన్ తీరప్రాంతాన్ని మొత్తం హుతీలు స్వాధీనం చేసుకున్నారు. కీలకమైన నౌకాకేంద్ర నగరం మోఖాను గురువారం తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. వారి నుంచి మోఖాను విడిపించేందుకు సౌదీ వైమానికదళం ఆ నగరంలోని విమానాశ్రయంపై శుక్రవారం బాంబుదాడులు చేసింది. ఇదిలా ఉండగా, లెబనాన్లోని హెజ్బొల్లా, హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఏకంగా 1,100 టన్నుల బాంబులు కుమ్మరించింది. పేలుళ్ల ధాటికి ఆ ప్రాంతంలో 4.2 తీవ్రతతో భూకంపం సంభవించింది.

# 9/11 దాడులపై 1.73 లక్షల పత్రాలు విడుదల

**న్యూయార్క్:** న్యూయార్క్ జరిగిన 9/11 ఉగ్రవాద దాడికి సంబంధించిన 1.73 లక్షల పేజీల రికార్డులను నగర మేయర్ జోహ్రాన్ మజ్దానీ విడుదల చేశారు. ఆ దాడులు జరిగి 25 ఏళ్లు పూర్త యిన సందర్భంగా మంగళవారం వీటిని ఆన్లైన్లో అప్లోడ్ చేశారు. 2001 సెప్టెంబరు 11న న్యూయార్క్ లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ ట్విన్ టవ ర్లపై జరిగిన ఉగ్రదాడిలో 2,977 మంది మరణించారు. అనంతరం తలె త్తిన అనారోగ్య సమస్యల కారణంగా 9,400 మంది ప్రాణాలు కోల్పో యారు. అనారోగ్య సమస్యలకు సంబంధించిన రికార్డులను ఇంతవరకు రహస్యంగా ఉంచగా వాటిని ఇప్పుడు బహిర్గతపరిచారు. ఆ పత్రాలను ప్రజానీకానికి అందుబాటులో ఉంచాలని 9/11 హెల్త్వాచ్ అనే సంస్థ న్యాయపోరాటం చేస్తున్న నేపథ్యంలో ఈ ప్రతాలు వెల్లడి కావడం గమ నార్హం. దాడుల తరువాత విషవాయువులు వ్యాపించినట్టు అధికార యంత్రాంగానికి తెలుసునని, కానీ పరిహార బాధ్యతల నుంచి తప్పించు కునేందుకు తక్కువ చేసి చూపించిందని మర్దనీ తెలిపారు. విషవాయు వులు వ్యాపించినా నాయకులు అబద్ధమాడి, నగరవాసుల నమ్మకాన్ని వమ్ము చేశారని చెప్పారు.

# టీమిండియాలో గాయాల బెడద

## కీలక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానించిన బీసీసీఐ




భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మరో కీలక పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)లో 'హెడ్-స్పోర్ట్స్ సైన్స్ అండ్ మెడిసిన్' పదవికి మళ్లీ దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టును గతేడాది సెప్టెంబర్‌లోనూ భర్తీ చేసేందుకు ప్రయత్నించినా.. సరైన అభ్యర్థి దొరకకపోవడంతో ప్రక్రియ పూర్తికాలేదు. ఈ పదవి 2025 మార్చి తర్వాత ఖాళీగా ఉంది. దాదాపు మూడేళ్లు సీవోఈలో సేవలందించిన మాజీ టీమిండియా ఫిజియో నితిన్ పటేల్ బాధ్యతల నుంచి తప్పుకోవడంతో ఈ ఖాళీ ఏర్పడింది. 2023 వన్డే ప్రపంచకప్ ముందు జస్‌ప్రీత్ బుమ్రా, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, మహ్మద్ షమీల రికవరీలో పటేల్ కీలక పాత్ర పోషించారు. కొత్తగా ఎంపికయ్యే వ్యక్తి బీసీసీఐ స్పోర్ట్స్ సైన్స్, మెడిసిన్ విభాగానికి వ్యూహాత్మక, నిర్వహణపరమైన నాయకత్వం వహించాలి. జాతీయ జట్టు ఫిజియోలు, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ నిపుణులతో పాటు సీవోఈలోని వైద్య సిబ్బందిని పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఆటగాళ్ల గాయాల నివారణ, చికిత్స, పునరావాసం, ఫిట్‌నెస్, శారీరక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. కొత్త వైద్య విధానాలు, పరిశోధనలు, సాంకేతికతను ఉపయోగించడం కూడా ఈ పోస్టులో కీలక బాధ్యతలుగా బీసీసీఐ పేర్కొంది. ఆటగాళ్ల ఆరోగ్యం, దీర్ఘకాలిక ఫిట్‌నెస్, గాయాల ముప్పు తగ్గించడం వంటి అంశాలపై వ్యూహాలను రూపొందించాల్సి ఉంటుంది. ఈ పోస్టుకు స్పోర్ట్స్ సైన్స్ లేదా సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ తప్పనిసరి. డాక్టరేట్ ఉంటే అదనపు అర్హతగా పరిగణిస్తారు. ప్రొఫెషనల్ లేదా ఒలింపిక్ క్రీడల్లో బృందాలకు నాయకత్వం వహించిన కనీసం ఐదేళ్ల అనుభవం ఉండాలి. అభ్యర్థి వయసు 60 ఏళ్లలోపు ఉండాలి. ఎంపికైన వ్యక్తి సీవోఈలో హెడ్ ఆఫ్ క్రికెట్‌గా ఉన్న మాజీ భారత బ్యాటర్ వీవీఎస్ లక్ష్మణ్‌కు రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 30 సాయంత్రం 5 గంటల్లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థులను వ్యక్తిగత ఇంటర్వ్యూకు పిలుస్తారు. ఈ పోస్టు భర్తీ విషయంలో తొందరపడబోమని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇటీవలే చెప్పారు. సీవోఈలో ప్రస్తుతం సుమారు 16 మంది ఫిట్‌నెస్, రిహాబిలిటేషన్ సేవలు అందిస్తున్నారని.. అయితే వారందరినీ పర్యవేక్షించేందుకు సరైన నిపుణుడు అవసరమని తెలిపారు. అలాంటి నిపుణులు భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.



# రాహుల్ ద్రవిడ్ యజమానిలా వ్యవహరిస్తున్నారు

## విక్రమ్ రాథోడ్ ఆసక్తికర వ్యాఖ్యలు

భారత క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ సాధారణంగా కోచ్‌గా కనిపిస్తారు. కానీ యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ (ఈటీపీఎల్)లో ఆయన కొత్త పాత్రలో కనిపిస్తున్నారు. డబ్లిన్ గార్డియన్స్ ఫ్రాంచైజీ యజమానిగా వ్యవహరిస్తున్నారు. అయితే జట్టు తొలి ఐదు మ్యాచ్‌ల్లో ఒక్క విజయం కూడా సాధించలేదు. అయినా ద్రవిడ్ ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదని ఆ జట్టు కోచ్ విక్రమ్ రాథోడ్ తెలిపారు. టీమిండియా, ఐపీఎల్‌లో ద్రవిడ్‌తో కలిసి పనిచేసిన రాథోడ్‌కు ఆయన్ను యజమాని పాత్రలో చూడటం కొత్త అనుభవం. "రాహుల్ యజమానిలా వ్యవహరిస్తున్నారు. పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. తొలి దశలో మేం ఐదు మ్యాచ్‌లు ఆడినా ఒక్కటి కూడా గెలవలేదు. అయినా ఆయన పూర్తిగా మాకు మద్దతుగా నిలిచారు" అని రాథోడ్ చెప్పారు. కోచ్‌గా జట్లపై ఎలాంటి ఒత్తిడి ఉంటుందో ద్రవిడ్‌కు బాగా తెలుసని అన్నారు. ఫలితాలు అనుకున్నట్లు రాకపోయినా ఎలా స్పందించాలో ఆయనకు అవగాహన ఉందన్నారు. డబ్లిన్ గార్డియన్స్‌లో రవిచంద్రన్ అశ్విన్ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని రాథోడ్ వెల్లడించారు. ప్రత్యర్థులపై వ్యూహాలు, జట్టు ఎంపిక వంటి రోజువారీ క్రికెట్ వ్యవహారాలను ప్రధానంగా అశ్విన్ చూసుకుంటున్నారని తెలిపారు. అశ్విన్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆటగాళ్లపై అపారమైన అవగాహన ఉందని రాథోడ్ చెప్పారు. "అతడిని క్రికెట్ అభిమాని అని పిలుస్తాను. ప్రపంచవ్యాప్తంగా ఎంతమంది ఆటగాళ్లను, ఎన్ని మ్యాచ్‌లను గమనిస్తాడో ఆశ్చర్యంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. భారత క్రికెట్‌లోనే ఎక్కువ కాలం పనిచేసిన తనకు ఈటీపీఎల్ కొత్త అనుభవమని రాథోడ్ తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో అశ్విన్ జట్టులో ఉండటం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. స్థానిక పరిస్థితులు, ఆటగాళ్ల సామర్థ్యంపై అశ్విన్‌కు ఉన్న అవగాహన తన పనిని మరింత సులభం చేసిందని చెప్పారు.




# కౌంటీ క్రికెట్‌లో కుల్దీప్ యాదవ్ మాయ

## ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లతో గంభీర్‌కు గట్టి సందేశం

టీమిండియాలో చోటు కోసం ఎదురుచూస్తున్న స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, ఇంగ్లండ్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శనతో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. యార్క్‌షైర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ చైనామన్ బౌలర్, ఎసెక్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 10 వికెట్లు పడగొట్టి తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. బంతితోనే కాకుండా బ్యాట్‌తోనూ రాణించి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. నిలకడగా అవకాశాలు దక్కని ప్రస్తుత తరుణంలో ఈ ప్రదర్శన టీమిండియా యాజమాన్యానికి, ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు గట్టి సందేశం పంపినట్లుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఒకే మ్యాచ్‌లో 10 వికెట్ల ప్రదర్శన

ఎసెక్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో యార్క్‌షైర్ తరఫున బరిలోకి దిగిన కుల్దీప్ యాదవ్ ఆద్యంతం ఆధిపత్యం చెలాయించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 70 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టగా, రెండో ఇన్నింగ్స్‌లో మరింత చెలరేగి 50 పరుగులకే 6 వికెట్లు పడగొట్టాడు. దీంతో మ్యాచ్ మొత్తంలో 120 పరుగులకు 10 వికెట్లు సాధించిన ఘనతను అందుకున్నాడు. అంతకుముందు బ్యాటింగ్‌లోనూ కీలకమైన 36 పరుగులు చేసి జట్టు స్కోరు 390కి చేరడంలో తన వంతు పాత్ర పోషించాడు. ఎసెక్స్ తొలి ఇన్నింగ్స్‌లో 284 పరుగులకే ఆలౌట్ అయింది.

### ఇంగ్లండ్, భారత పిచ్‌ల మధ్య తేడా ఇదే..

మ్యాచ్ అనంతరం కుల్దీప్ మాట్లాడుతూ ఇంగ్లండ్ పిచ్‌ల స్వభావాన్ని వివరించాడు. "ఇక్కడి వికెట్లపై బౌలింగ్ చేయడం చాలా బాగుంది. పిచ్‌లోనే మంచి పేస్ ఉండటంతో మనం వేగంగా బంతులు వేయాల్సిన అవసరం లేదు. బంతి పిచ్ అయ్యాక వేగం పుంజుకుంటుంది. మనం చేయాల్సిందల్లా బంతిని బాగా స్పిన్ చేయడమే. భారత పిచ్‌లతో పోలిస్తే ఇది పూర్తిగా భిన్నం. మన దగ్గర వికెట్లు నెమ్మదిగా ఉంటాయి, స్పిన్ ఎక్కువ తిరుగుతుంది. కానీ బ్యాటర్లు సర్దుకోవడానికి సమయం దొరుకుతుంది. ఇక్కడ పిచ్ వేగం కారణంగా బ్యాటర్లు బ్యాక్‌ఫుట్‌పై ఆడితే దొరికిపోతారు. ఫ్రంట్‌ఫుట్‌పై ఆడాల్సి వస్తుంది. అప్పుడే కీపర్ క్యాచ్, స్లిప్ క్యాచ్ లేదా షార్ట్ లెగ్ క్యాచ్ రూపంలో వికెట్లు తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది" అని కుల్దీప్ విశ్లేషించాడు.

### గంభీర్‌కు సందేశమా?

లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్లు (చైనామన్) ప్రపంచ క్రికెట్‌లో చాలా అరుదు. అలాంటి అరుదైన నైపుణ్యం ఉన్నప్పటికీ, 2017లో అరంగేట్రం చేసినప్పటి నుంచి కుల్దీప్ కేవలం 19 టెస్టుల్లో మాత్రమే ఆడాడు. కెరీర్ ఆరంభంలో అశ్విన్, జడేజా ద్వయం కారణంగా బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఇప్పుడు హెడ్ కోచ్‌గా వచ్చిన గౌతమ్ గంభీర్, కాస్త బ్యాటింగ్ చేయగల బౌలర్లకే ప్రాధాన్యత ఇస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగానే వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ వంటి ఆటగాళ్లకు అవకాశాలు లభిస్తుండగా, కుల్దీప్ జట్టులోకి వస్తూ పోతూ ఉన్నాడు. నిలకడగా అవకాశాలు లేక తన పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించలేకపోతున్నాడు. ఈ నేపథ్యంలో కౌంటీల్లో 10 వికెట్ల ప్రదర్శనతో తన ప్రధాన బలం బౌలింగే అని, అవకాశాలిస్తే ఎలాంటి పిచ్‌పైనైనా వికెట్లు తీయగలనని కుల్దీప్ యాదవ్ సెలక్టర్లకు, యాజమాన్యానికి స్పష్టమైన సంకేతాలు పంపాడు.

# స్లెడ్జింగ్‌కు ప్రతీకారం.. తిలక్ వర్మకు చుక్కలు చూపించిన వైభవ్ సూర్యవంశీ..

దులీప్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ నాలుగో రోజు ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. సౌత్ జోన్ కెప్టెన్, తెలుగు ఆటగాడు తిలక్ వర్మతో ఈస్ట్ జోన్ వైస్ కెప్టెన్, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మైదానంలో వాగ్వాదానికి దిగాడు. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఈస్ట్ జోన్ విజేతగా నిలిచి, 13 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత టైటిల్‌ను కైవసం చేసుకుంది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ ఫైనల్లో సౌత్ జోన్ ఇన్నింగ్స్ సందర్భంగా తిలక్ వర్మ బ్యాటింగ్‌కు వచ్చాడు. ఈ సమయంలో వైభవ్ అతడిని మాటలతో రెచ్చగొట్టే ప్రయత్నం (స్లెడ్జింగ్) చేశాడు. తొలిరోజు తాను బ్యాటింగ్ చేస్తున్నప్పుడు తిలక్ తనను స్లెడ్జింగ్ చేసినందుకు బదులు తీర్చుకున్నాడు. ఈ క్రమంలో వైభవ్ భుజం తిలక్‌కు తగలడంతో సౌత్ జోన్ కెప్టెన్ అంపైర్‌కు ఫిర్యాదు చేశాడు. అంపైర్ వచ్చి వైభవ్‌తో మాట్లాడుతుండగా.. "సార్, ఫస్ట్ ఇన్నింగ్స్‌లో నాతో కూడా ఇలాగే జరిగింది" అని అతను సరదాగా గుర్తుచేశాడు. ఈ ఘటన మైదానంలో కాసేపు ఉత్కంఠ రేపింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఈస్ట్ జోన్.. కెప్టెన్ ఇషాన్ కిషన్ అద్భుత డబుల్ సెంచరీతో చెలరేగడంతో ఏకంగా 708 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సౌత్ జోన్‌ను 325 పరుగులకే ఆలౌట్ చేసింది. దీంతో భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించడంతో ఈస్ట్ జోన్ విజేతగా నిలిచింది. 2012-13 సీజన్ తర్వాత ఈస్ట్ జోన్‌కు ఇదే తొలి దులీప్ ట్రోఫీ కావడం విశేషం. ఈ విజయంతో సౌత్ జోన్ వరుసగా రెండోసారి టైటిల్ గెలవాలన్న ఆశలకు గండిపడింది. ఓటమి తర్వాత సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ స్పందించాడు. ఈ ఫలితం నిరాశపరిచిందని, కానీ ఈ గేమ్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నామని చెప్పాడు. "నిజం చెప్పాలంటే, ఈస్ట్ జోన్ మమ్మల్ని పూర్తిగా డామినేట్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 700 పరుగులు ఇచ్చినప్పుడే మ్యాచ్ మా చేజారింది. వారి బ్యాటర్లకు క్రెడిట్ ఇవ్వాలి. మేం బౌలింగ్‌లో మరికొంత మెరుగ్గా రాణించాల్సింది" అని తిలక్ వర్మ అంగీకరించాడు. ఈ మ్యాచ్‌లో తిలక్ 99 పరుగులు చేసి త్రుటిలో సెంచరీ చేజార్చుకున్నాడు.



# కుల్దీప్ యాదవ్ రికార్డును బ్రేక్ చేసిన శ్రీ చరణి!

మహిళల టీ20 ఆసియా కప్ 2026లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా క్రికెటర్, తెలుగు తేజం శ్రీ చరణి చరిత్ర సృష్టించింది. ఈ మ్యాచ్‌లో ఒక వికెట్ తీయడం ద్వారా అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగంగా 50 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి భారత ప్లేయర్‌గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలో టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పేరిట ఉన్న రికార్డ్‌ను శ్రీ చరణి అధిగమించింది. తొలి సెమీ ఫైనల్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు వేసిన ఈ కడప బిడ్డ 14 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్(జువైరియా ఫెర్దౌస్) తీసింది. ఇది శ్రీ చరణికి 50వ వికెట్ కాగా.. 29 మ్యాచ్‌ల్లోనే ఆమె ఈ మైలురాయిని అందుకుంది. తద్వారా కుల్దీప్ యాదవ్ పేరిట ఉన్న రికార్డ్‌ను అధిగమించింది. 2023లో కుల్దీప్ యాదవ్ 30 మ్యాచ్‌ల్లో 50 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. దీంతో భారత పురుష, మహిళా క్రికెటర్లలో కలిపి అత్యంత వేగంగా 50 వికెట్లు పడగొట్టిన ప్లేయర్‌గా శ్రీ చరణి అరుదైన ఘనతను సాధించింది. వరుణ్ చక్రవర్తి(32 మ్యాచ్‌లు), అర్ష్‌దీప్ సింగ్(33 మ్యాచ్‌లు), రాధా యాదవ్(35 మ్యాచ్‌లు) అత్యంత వేగంగా 50 వికెట్ల ఘనతను అందుకున్న జాబితాలో కొనసాగుతున్నారు. అయితే ఓవరాల్ గా మహిళా క్రికెట్‌లో అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన రెండో ప్లేయర్‌గా శ్రీ చరణి నిలిచింది. చైనాకు చెందిన మెంగ్టింగ్ లియు 28 మ్యాచ్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. శ్రీ చరణి, లీ కాస్పరెక్, అనీసా మహమ్మద్ 29 మ్యాచ్‌ల్లో ఈ ఘనతను అందుకొని రెండో స్థానంలో కొనసాగుతున్నారు. బంగ్లాతో మ్యాచ్‌లో ఒక వికెట్ తీయడంతో శ్రీ చరణి ఖాతాలో మరో రికార్డు కూడా నమోదైంది. 50 వికెట్ల మైలురాయి అందుకున్న రెండో భారత పిన్న వయస్కురాలిగా కూడా శ్రీ చరణి నిలిచింది. 22 ఏళ్ల 37 రోజుల వయసులో శ్రీచరణి ఈ ఘనతను అందుకుంది. రాధా యాదవ్ 20 ఏళ్ల 340 రోజుల వయసులో ఈ ఘనతను అందుకొని తొలిస్థానంలో కొనసాగుతోంది.






## గోదారి గట్టు రేంజ్‌లో ఒకటి వదలనున్న రావిపూడి..!

అనిల్ రావిపూడి 'జనవరి 12 విడుదల' సినిమాపై అంచనాలు మెల్ల మెల్లగా పెరుగుతున్నాయి. షూటింగ్ ప్రారంభం సమయంలో చేసిన వీడియోలు, టైటిల్ రివీల్ కోసం చేసిన వీడియోల కారణంగా సినిమా మళ్లీ ఫ్యామిలీ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఈసారి వెంకటేష్, కళ్యాణ్ రామ్‌లు కలిసి చేసే సందడి అంతా ఇంతా ఉండదని అనిల్ రావిపూడి అంటున్నాడు. ఇక హీరోయిన్స్‌గా నటిస్తున్న కీర్తి సురేష్, కృతి శెట్టి సైతం ఇంతకు ముందు వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం హీరోయిన్స్ ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరిల తరహాలో వినోదాన్ని పంచడం ఖాయం అని ప్రేక్షకులు నమ్మకంగా ఉన్నారు. ఈ సినిమాకు సంగీతాన్ని జీవీ ప్రకాష్ కుమార్ అందిస్తున్నాడు. మొదటి సారి జీవీ ప్రకాష్ కుమార్‌తో అనిల్ రావిపూడి వర్క్ చేస్తున్న నేపథ్యంలో ఎలా ఉంటుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ సినిమాలకు సంగీతం భీమ్స్ సిసిరోలియో అందించిన విషయం తెల్సిందే. అయితే ఈసారి సంగీత దర్శకుడిని మార్చడం ద్వారా అంతకు మించి ఆశిస్తున్నాడనే ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో జీవీ ప్రకాష్ కుమార్ ఇచ్చిన మ్యూజిక్ ఆల్బంలు కొన్ని మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కనుక ఈ సినిమాతో మరోసారి జీవీ తన సత్తా చాటుతాడనే నమ్మకం కలుగుతుంది. ఇప్పటికే పాటల రికార్డింగ్ మొదలు పెట్టారని తెలుస్తోంది. ఆ మధ్య సంగీత దర్శకుడితో కలిసి అనిల్ రావిపూడి ఒక ఫన్నీ వీడియోను చేసిన సమయంలోనే కొన్ని పాటల ట్యూన్స్ ను రెడీ చేశారట. ఇప్పుడు ఒక పాటను విడుదల చేయడం కోసం రెడీ చేస్తున్నారు అంటూ యూనిట్ సభ్యుల నుంచి లీక్ అందుతోంది.

## వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'.. టీజర్‌కు టైమ్ ఫిక్స్!


విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్: 47) సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్న వారికి చిత్ర యూనిట్ ఒక అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీ అధికారిక టీజర్‌ను రేపు (శనివారం) మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్నట్లు సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్, నివేదా పేతురాజ్, రావు రమేశ్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. గతంలో వెంకటేష్ హీరోగా నటించిన క్లాసిక్ హిట్స్ 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు అందించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రాల్లోని సంభాషణలు, వెంకటేష్ కామెడీ టైమింగ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మళ్లీ ఇన్నాళ్లకు వీరిద్దరి కాంబినేషన్‌లో పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వస్తుండటంతో సినిమాపై విపరీతమైన క్రేజ్ నెలకొంది. ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. తాజా అప్‌డేట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.






## నాగచైతన్య 'వృషకర్మ' వచ్చేస్తోంది.. భారీ అంచనాల మధ్య రిలీజ్ డేట్ ఫిక్స్!

నాగ చైతన్య హీరోగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వృషకర్మ' విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ మైథలాజికల్ థ్రిల్లర్‌ను 2026 డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఓ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. 'విరూపాక్ష' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తుండటం, సుకుమార్ రైటింగ్స్ భాగస్వామ్యంతో ఎస్‌విసిసి పతాకంపై ఈ చిత్రం నిర్మితమవుతుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పురాణ గాథల నేపథ్యంతో మిస్టరీ, థ్రిల్లర్ అంశాలను జోడించి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో నాగ చైతన్య మునుపెన్నడూ చూడని విభిన్నమైన, పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే ఆయనకు సంబంధించిన షూటింగ్ పార్ట్ కూడా పూర్తయింది. ఇందులో చైతూ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. బాలీవుడ్ నటుడు స్పర్శ్ శ్రీవాస్తవ ప్రతినాయకుడిగా నటిస్తుండగా, ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆయన మేకోవర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. 'కాంతార', 'విరూపాక్ష' చిత్రాలతో సంచలనం సృష్టించిన అజనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, రాగుల్ డి హేరియన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనింగ్‌తో సినిమా విజువల్స్ అత్యద్భుతంగా ఉండబోతున్నాయని చిత్రబృందం ధీమా వ్యక్తం చేసింది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్, బిహైండ్-ది-సీన్స్ వీడియోలు సినిమాలోని ప్రత్యేకమైన ప్రపంచాన్ని, విజువల్ గ్రాండియర్‌ను పరిచయం చేశాయి. తాజాగా రిలీజ్ డేట్‌ను లాక్ చేయడంతో, దేశీయంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ భారీ స్థాయిలో ప్రమోషన్లు నిర్వహించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. విభిన్నమైన కథాంశంతో, భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక బృందంతో వస్తున్న 'వృషకర్మ' నాగ చైతన్య కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.




## ఇంటెన్స్ లవ్ స్టోరీ, పీరియడ్ ఫిలింస్ చేయాలని ఉంది: రకుల్ ప్రీత్ సింగ్

తెలుగుతో పాటు బాలీవుడ్‌లో విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా తన కెరీర్ ఆకాంక్షలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సినీ ప్రయాణంలో ఇప్పటివరకు పూర్తి స్థాయి, హృదయాలను హత్తుకునే ఇంటెన్స్ లవ్ స్టోరీలో నటించలేదని, అలాంటి ఎమోషనల్ రొమాంటిక్ డ్రామాలో నటించాలనే బలమైన కోరిక ఉందని వెల్లడించారు. అలాగే చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పీరియడ్ డ్రామాలు లేదా హర్రర్ జోనర్‌లలో ఇప్పటివరకు భాగం కాలేదని, ఆ జోనర్లలో కూడా విభిన్నమైన ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా, నటిగా తనలోని సామర్థ్యాన్ని సవాల్ చేసే స్క్రిప్ట్‌లను ఎంచుకోవడమే ఇకపై తన ప్రాధాన్యత అని ఆమె స్పష్టం చేశారు. ఇకపై సినిమాల విషయంలో బిగ్ బ్యానర్ లేదా జానర్ ప్రాధాన్యత కంటే, తను పోషించే పాత్రకు ఎంతవరకు ప్రాధాన్యం ఉందనేది ముఖ్యమని రకుల్ తెలిపారు. కేవలం తెరపై కనిపించడం మాత్రమే కాకుండా, నటిగా తనను మానసికంగా ఉత్తేజపరిచే మరియు కొత్తదనంతో కూడిన సవాలుతో కూడిన పాత్రలనే అంగీకరిస్తానని ఆమె స్పష్టంచేశారు. ప్రముఖ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం'లో రకుల్ శూర్పణఖ పాత్రలో కనిపిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ (రాముడు), సాయి పల్లవి (సీత), యష్ (రావణుడు), కాజల్ అగర్వాల్ (మండోదరి) ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మోస్ట్ అవైటెడ్ చిత్రం మొదటి భాగం నవంబర్ 6న అంతర్జాతీయంగా విడుదల కానుంది.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342